ANDHRA JYOTI, VIJAYAWADA Regd.No HVJ 37

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఉదయం

★★★ Telephones : 74212, 74343

సంపుటి 16
సంచిక 83

విజయవాడ, సెప్టెంబరు 23, 1975 మంగళవారం

6 పేజీలు
25 పైసలు

121878

మీకో పుస్తకం ఉచితం!

ముచ్చటైన మూడు రంగుల ముఖచిత్రంతో అందముగా ముద్రించబడిన "యాత్రికుని మార్గం" అనే పుస్తకం మీరు ఉచితంగా కావాలనుకొంటే మీ చిరునామా మాకు తెల్పండి. పోస్టు ఖర్చులు మేమే భరించి మీ కా అందమైన పుస్తకాన్ని ఉచితంగా పంపుతాము.

ఫార్ కార్నర్స్, పోస్టుబాక్సు 315.
FAR CORNERS. విజయవాడ-2.

గ్రామ్స్ : గోల్డ్ స్థాపితం : 1930 ఫోన్ : 22862

శిలేమాన్‌ఖాన & మహబూబ్‌ఖాన

ఎయిర్ కండిషన్డ్ జ్యూయలరీ షో రూమ్



సరాఫ్ బజార్, మెయిన్ రోడ్, గుంటూరు-3

అధునాతన వెండి, బంగారు ఆభరణములకై సందర్శించండి.

రాష్ట్రంలో సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్ర నిర్మాణం ఆవశ్యకత

కేంద్రాన్ని గట్టిగా కోరినట్లు శ్రీ వెంగళరావు వెల్లడి

239 కోట్లతో రాష్ట్రంలో మంచినీటి పథకాలు

ఆర్థిక సహాయంపై నేడే హైదరాబాద్‌లో ప్రపంచబ్యాంకి బృందం చర్చలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22—ముగ్గురు సభ్యులు కల్గిన ప్రపంచం బ్యాంకి ప్రతినిధివర్గం రేపు ఇక్కడ రాష్ట్ర ముఖ్యమంత్రితోను, పంచాయతీ రాజ్ శాఖ మంత్రితోను, ఇతర అధికారులతోను ఉన్నత స్థాయి చర్చలు జరుపనున్నది. సుమారు 239 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని అంచనా వేసిన గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా పథకాలను గురించి ఈ చర్చలు జరుగుతాయి. ఈ మొత్తాన్ని ఋణంగా ఇవ్వవలసిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచం బ్యాంకిని కోరింది.

పంచాయతీరాజ్‌శాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు నేటి సాయంత్రం ఇక్కడ

(మిగతా 3 వ పేజీలో)

ఇరిగేషన్ ప్రాజెక్టులకు అదనపు నిధుల పట్ల ఆశాభావం

ధాన్యం లెవీ ధర హెచ్చింపుకు ఢిల్లీ సమ్మతించే అవకాశం లేదని సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22—రామగుండంవద్ద సూపర్‌థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుచేయాలని కేంద్రాన్ని గట్టిగా కోరినట్లు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ విలేకరులతో చెప్పారు.

ముఖ్యమంత్రి ఢిల్లీనుంచి నేటిఉదయం ఇక్కడకు తిరిగివచ్చారు.

తమిళనాడులో-నైవేలి, కల్పకంలలో-ఇప్పటికే రెండు కేంద్ర ప్రాజెక్టులు వున్నాయని, ఆ రాష్ట్రంలో మరొక ప్రాజెక్టు ఏర్పాటు చేయడం న్యాయంగా వుండదని ముఖ్యమంత్రి చెప్పారు.

రామగుండంవద్ద గాని, కొత్తగూడెం సమీపంలో మనుగూరువద్దగాని సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం ఏర్పాటుకు అన్ని విధాలా తగిన స్థలమని చెబుతూ, ఆ ప్రాజెక్టు నివేదికలను రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు ఇంతకుముందే కేంద్రానికి పంపించారని ముఖ్యమంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం న్యాయం కలుగ

(మిగతా 3 వ పేజీలో)



గుజరాత్, రాజస్థాన్‌లలోని వరద బాధిత ప్రాంతాలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి విమానంలో నుంచి తిలకించినప్పటి దృశ్యం

రాష్ట్రం కృషిపట్ల కేంద్రం హర్షం

ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబరు 22— వ్యవసాయ రంగంలోను, ఇతర రంగాలలోను రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషికి కేంద్రం హర్షిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ చెప్పారు.

శ్రీ రావు నేటి ఉదయం ఢిల్లీనుంచి ఇక్కడికి తిరిగి వచ్చారు. ప్రధాన మంత్రినిగాక శ్రీయుతులు జగ్‌జీవన్ రామ్, సి. సుబ్రహ్మణ్యం, టి. ఎ. పాయ్, ఉమాశంకర్ దీక్షిత్, ఓమ్ మెహతాలను కూడా ఆయన కలుసుకున్నారు.

రాష్ట్ర సమస్యలు కేంద్ర నాయకులకు తెలుసునని, వారు వాటిని సానుభూతితోను, అవగాహనతోను పరిష్కరిస్తారని ముఖ్యమంత్రి చెప్పారు.

జాతీయ క్రీడాసంస్థ దక్షిణాది కేంద్రం స్థాపించడానికి 30 హెక్టార్ల స్థలాన్ని కేటాయించాలని బెంగుళూరు యూనివర్సిటీ నియమించిన కమిటీ సిఫారసు చేసింది.

"చుట్ట తిరగేసి కాలిస్తే క్యాన్సరట, మానేయరాదూ?

"సబ్బు వాడితే క్యాన్సరు అన్నారు, తమరు మానేశారా? అలాగే బిగుతు వస్త్రాలు వాడితే క్యాన్సరు అన్నారు.....!"

అల్యూమినియం తదితర లోహాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి దృష్ట్యా దిగుమతులకు స్వస్తి

అగ్నిగుండాల గనుల కాన్సన్‌ట్రేటర్ ప్రారంభోత్సవ సభలో కేంద్ర సహాయ మంత్రి శ్రీ యాదవ్ వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 22—దేశంలో రాగి ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడానికి కృషి జరుగుతున్నదని, అల్యూమినియం ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధ్యమైందని, ఈ సంవత్సరం నుంచి దిగుమతులను ఆపివేయడం జరుగుతుందని కేంద్ర ఉక్కు, గనులశాఖ సహాయ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడు ప్రకటించారు.

గుంటూరుజిల్లా విసుకొండ తాలూకా బండలమెట్టులో కాన్సన్‌ట్రేటర్‌కు ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వం 2500 కోట్ల రూపాయలు విలువచేసే ఎరువులు, లోహాలను దిగుమతి చేసుకొంటున్నట్టు. కొన్ని సరకుల విషయంలో స్వయంసమృద్ధి సాధించిన దృష్ట్యా దిగుమతులను ఆపివేయడం జరుగుతుందని అన్నారు.

విదేశీశక్తుల కుట్రలను, విద్రోహక చర్యలను విఫలం చేయడానికి ఆత్యయిక పరిస్థితిని ప్రకటించడం జరిగిందని, లక్ష్యం పూర్తిఅయిన తరువాత ఆత్యయిక పరిస్థితిని ఉపసంహరించడం జరుగుతుందని శ్రీ యాదవ్ తెలియజేశారు.

ఆత్యయిక పరిస్థితిని ప్రకటించిన తరువాత ప్రజలలో క్రమశిక్షణ కానవచ్చుతుందని, కాలానుగుణమైన మార్పు ప్రజలలో తీసుకొనివచ్చే లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ చర్య గైకొన్నదని అన్నారు.

పరిశ్రమల మేనేజిమెంట్‌లో కార్మికులకు కూడా భాగస్వామ్యం వుండాలని ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన అన్నారు.

కార్మికుల సమస్యలను సుహృద్భావ ధోరణిలో పరిష్కరించడానికి మేనేజిమెంట్స్ దోహదం చేయాలని అన్నారు.

యజమానులు వారి కార్మికుల సంక్షేమానికి బాధ్యత వహించాలని, కార్మికులకు పోషకాహారాన్ని అందచేయాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

సభకు రాష్ట్ర ఎక్సయిజ్ మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు.

(మిగతా 9వ పేజీలో)

పరకాల తాలూకా గ్రామంలో రోమన్ బంగారం నాణెం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22—వరంగల్‌జిల్లా పరకాల తాలూకా గొర్లవాయిడ్ గ్రామంలో, క్రీస్తు శకం 180వ సంవత్సరానికి చెందిన రోమన్‌రాజి పోస్టినా బొమ్మవున్న బంగారు నాణెం ఇటీవల లభించినట్టు సాంఘిక సంక్షేమ, సాంకేతిక విద్యాశాఖల మంత్రి శ్రీ భట్టం శ్రీరామమూర్తి నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఆ ప్రాంతంలో రోమన్‌నాణాలు లభించడాన్ని బట్టి, ప్రాచీన ఆంధ్రదేశంలో రోమన్లు సాగించిన వర్తక వాణిజ్యాలపై ముఖ్యమయిన చారిత్రికాంశాలు వెలుగులోకి రాగలవని భావిస్తున్నారు.

కొన్ని సంవత్సరాల క్రితం నల్గొండ జిల్లాలో వంద రోమన్ వెండి నాణాలు లభ్యం అయ్యాయి.

కృష్ణానది లోయలో రోమన్‌ల వర్తక కేంద్రాలు వున్న చోట్ల వారి బంగారు నాణాలు లభించడం అందరికి తెలిసిన విషయమే.

ఆర్థిక కార్యక్రమం అమలుకు వీలుగా పి.సి.సి.ల పటిష్ఠత

ఆరు రాష్ట్రాలకే ప్రచార కమిటీల నియామకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22—నూతన ఆర్థిక కార్యక్రమాన్ని అమలుపరచడంలో రాష్ట్ర ప్రభుత్వాలలో సహకరించడానికి, ఆత్యయిక పరిస్థితిని ప్రకటించవలసిన ఆవశ్యకతను ప్రజలకు తెలియజెప్పడానికి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీల యంత్రాంగాలను పటిష్ఠం చేయడం జరుగుతున్నది.

ప్రతిపక్షాలు అధికారంలోవున్న తమిళనాడు, గుజరాత్‌లలో ఆర్థిక కార్యక్రమాన్ని అమలుపరచేందుకు వీలుగా ప్రజలను సమీకరించేందుకు కాంగ్రెసు పార్టీ కార్యక్రమాలను సిద్ధంచేసింది.

తమిళనాడులో ప్రచార కార్యక్రమాలను నిర్వహించేందుకు పి. సి. సి. రాష్ట్ర స్థాయిలో మూడు కమిటీలను నియమించింది.

గుజరాత్‌లో ఆర్థిక కార్యక్రమాన్ని అమలుపరుస్తున్న తీరును పరిశీలించడానికి ప్రతి జిల్లాకు ఇద్దరు లేదా ముగ్గురు పరిశీలకులను పార్టీ నియమించింది.

యు.ఎన్.ఐ. సర్వేలో మొత్తం ఆరు రాష్ట్రాలలో పి. సి. సి. లు రాష్ట్రస్థాయి కమిటీలను ఆర్థిక కార్యక్రమాన్ని, కనీస పరిమితి చట్టాన్ని అమలుపరచేందుకు నియమించింది.

పశ్చిమ బెంగాల్, ఒరిస్సాలలో కాంగ్రెసుపార్టీ కమ్యూనిస్టుల సహాయం తీసుకొన్నది.

ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు ఆర్థిక కార్యక్రమం గురించి చెప్పడమేకాక సంఘ విద్రోహశక్తులు, సరకులను అక్రమంగా నిల్వచేసేవారు, బ్లాక్ మార్కెటీర్లపై నిఘా వేయడానికి విజిలెన్స్ కమిటీలను నియమించింది.

కనీస పరిమితి చట్టం కింద మొత్తం 92 వేల మంది రైతులు రాతగునని రాష్ట్ర పి. సి. సి. అంచనా వేసింది.

భూస్వాములు దాచలుచేసిన వివరాలను పరిశీలించడం, పంపిణీచేయడం మున్నగు వాటిలో పి. సి. సి. తోడ్పడుతున్నది.

ప్రతి రైతులు, పౌర పరిశ్రమల యజమానులు, నేత పనివారితో సమావేశాలు ఉత్పత్తిపెంచే లక్ష్యంతో పి. సి. సి. ఏర్పాటు చేసింది.

అదనంగా 400 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఈ ఏడాది ఉద్యోగాలు

500 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లను రిక్రూట్ చేయనున్నట్లు కూడా ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22— నాలుగైదు సంవత్సరాల తరువాత ఈ సంవత్సరం 400 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు, 200 మంది మెడికల్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగాలు యిచ్చినట్టు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఢిల్లీనుంచి తిరిగి వచ్చిన తరువాత నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు. పెక్కు ప్రాజెక్టులలో పని ప్రారంభించినందున మరి 400 మంది ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌ను సర్వీసులలో చేర్చుకొనవచ్చునని కూడా ఆయన అన్నారు.

సింగరేణి గనుల యాజమాన్యంపై ఆరోపణలు ఖండన

ప్రభుత్వ రంగంలోని సింగరేణి బొగ్గు గనుల సంస్థ చైర్మన్ పేన, మేనేజింగ్ డైరెక్టర్ పేన తీవ్రమైన ఆరోపణలు ప్రధానికి 20 మంది లెజిస్లేటర్లు చేసినట్టు వచ్చిన వార్తను ఆయన దృష్టికి తీసుకొనిరాగా, ఆ వార్త నిరాధారమైనదని ముఖ్యమంత్రి ఖండించారు. "నేనెవరినీ మందలించలేదు. ప్రధానికి విజ్ఞప్తిచేసిన విషయం నాకు తెలియదు" అనిచెప్పి, "ఆ పిర్లు తాము చెప్పిన మాటలు వినకపోతే ఇటువంటి ప్రచారం చేస్తారు" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

రాజకీయ రంగంలో అసమరుల తొలగింపు సమస్య

రాజకీయ రంగంలో 'తొలగింపు' కార్యక్రమం ఎప్పుడు ప్రారంభిస్తారని అడిగిన ప్రశ్నకు, 'తగిన సమయంలో" అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

ఉన్నతాధికారుల రిటైర్‌మెంట్ వయస్సు గురించి చెబుతూ, ప్రస్తుతానికి ఒక ఐ.ఎ.ఎస్. ఆఫీసరును రిటైర్ చేయడం జరిగిందన్నారు.

అయితే, ఆ కార్యక్రమం అంతటిలో పూర్తి అయినట్లు కాదన్నారు. కొంతమంది ఆఫీసర్లపై ఆరోపణలు వున్నాయని, వాటిపై విచారణ జరపవలసి వుందని. కొద్దిమందిపై కోర్టులలో విచారణ జరుగుతున్నదని ముఖ్యమంత్రి చెప్పారు.

నిర్బంధ రిటైర్‌మెంట్ కార్యక్రమం ఫలితంగా, ఈ సంవత్సరం పెక్కుమంది సబ్ ఇన్‌స్పెక్టర్లను రిక్రూట్ చేసుకోవలసి రావచ్చునని ఆయన అన్నారు. ఈ సంవత్సరం 150 స్థానాలకు దాదాపు 20 వేల దరఖాస్తులు వచ్చాయని, వారిలో 5,300 మంది వ్రాత పరీక్షకు హాజరైనారని శ్రీ రావు గుర్తుజేశారు. పెద్దఎత్తున సబ్ ఇన్‌స్పెక్టర్లను, ఇతరులను రిటైర్ చేస్తున్న దృష్ట్యా, ఈ సంవత్సరం 500 మంది సబ్ ఇన్‌స్పెక్టర్లను రిక్రూట్ చేయాలని సంకల్పించినట్టు. కొత్తగా రిక్రూట్ చేసుకున్న వారికి మరొక శిక్షణ కేంద్రం ప్రారంభించదలచినట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

నేపాల్ రాజు బెల్గ్రేడ్ పయనం

ఖట్మండూ, సెప్టెంబరు 22— నేపాల్ రాజు వీరేంద్ర యుగోస్లావియాలో పర్యటన జరిపే నిమిత్తం నేడు ఇక్కడినుంచి బయలుదేరి బెల్గ్రేడ్ వెళ్ళారు. ఆయన వెంట రాణి ఐశ్వర్యదేవి రాజ్యలక్ష్మి కూడా వున్నారు.

నేపాల్ రాజదంపతులు తర్వాత ఇండియా, ఇరాన్, జోర్డాన్‌లను కూడా సందర్శిస్తారు. వారు సెప్టెంబర్ 28 వ తేదీన న్యూఢిల్లీ సందర్శిస్తారు. నేపాల్ రాజు పదవీస్వీకారం తర్వాత ఇండియాను సందర్శించడం ఇది రెండవ పర్యాయం.

అక్టోబరు ఒకటవ తేదీన రాజదంపతులు తిరిగి ఇక్కడికి వస్తారు.

ఇండో - చెక్ వాణిజ్యం పెంపుదల

సంయుక్త సంఘంలో పరిశీలన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22—ఇండో-చెకోస్లోవాక్ సంయుక్త సంఘం సమావేశం నేడు ప్రాగ్‌లో ప్రారంభమైంది. ఉభయదేశాల మధ్య సహకార అభివృద్ధికి గల నూతన అవకాశాల గురించి ఈ సమావేశం పరిశీలించగలదని భావిస్తున్నారు.

వరసంవత్సరం వాణిజ్యాన్ని అభివృద్ధి పరచడానికి గల అవకాశాల గురించి కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

"తమిళనాడులో గుట్టం పందాల రద్దు న్యాయసమ్మత"

మద్రాస్ హైకోర్టు తీర్పు

మద్రాస్, సెప్టెంబరు 22— కడచిన ఏప్రిల్‌నుంచి తమిళనాడులో గుర్రం పందాలను రద్దుచేసిన చట్టం సక్రమం అయిందేనని మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచి నేడు తీర్పు చెప్పింది.

ఈ డివిజన్ బెంచిలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ కె.వీరాస్వామి, జస్టిస్ శ్రీ ఎస్. కృష్ణస్వామిరెడ్డి వున్నారు. 1974 లో ఆమోదించిన తమిళనాడు హార్స్‌రైడింగ్ (రద్దు) పందాల చట్టాన్ని సవాలుచేస్తూ మద్రాస్ రేస్ క్లబ్, పందెపు గుర్రాలను పెంచే ఒక యజమాని పెట్టుకున్న రిట్ దరఖాస్తులను హైకోర్టు డివిజన్ బెంచి తోసివేసింది. రాష్ట్ర శాసనసభ అధికారాలకు మించిన అంశం ఇది అన్న దరఖాస్తుదారుల వాదనను న్యాయస్థానం అమోదించలేదు.

మద్రాస్‌లోను, ఉదకమండలంలో కూడా గుర్రం పందాలను ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నిర్వహించరాదని కోర్టు తీర్పులో వున్నది.

"వాటర్ బోర్డు" ఏర్పాటుచేస్తూ నేడో, రేపో రాష్ట్రప్రభుత్వ ఆర్డినెన్స్ జారీసంభవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22—రాష్ట్రంలో నీటి సరఫరా పథకాలను చేపట్టే నిమిత్తం "వాటర్ బోర్డు"ను ఏర్పాటుచేస్తూ ఒకటి రెండు రోజులలో ఆర్డినెన్స్ జారీకావడం సంభవమని తెలుస్తున్నది.

ఈ పథకాల నిమిత్తం ప్రపంచ బ్యాంకినుంచి లభించే ఋణాలను తిరిగి చెల్లించే బాధ్యతకూడా ఈ బోర్డు పైననే వుంటుంది.

ఋణాలను మంజూరుచేసేముందు అటువంటి బోర్డును ఏర్పాటు చేయాలని ప్రపంచం బ్యాంకి పట్టుదల చూపుతున్నందున ఆ బోర్డును ఏర్పాటు చేయడం తప్పనిసరి అయినది.

లోకసభలో సిక్కిమ్ ప్రతినిధిగా ఎస్. కె. రాయ్ ఎన్నిక

గాంగ్‌టక్, సెప్టెంబర్ 22—లోకసభలో సిక్కిమ్ ప్రతినిధిగా సిక్కిమ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. కె. రాయ్ పోటీ లేకుండా ఎన్నికైనారు.

రాష్ట్రంలో ఏటా అదనంగా 20 వేల ఎకరాల సాగుబడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22—ప్రధాన మంత్రి ప్రకటించిన 20 అంశాల కార్యక్రమం ప్రకారం రాష్ట్ర ఇరిగేషన్ దెవలప్‌మెంట్ కార్పొరేషన్ తన కార్యకలాపాలను చురుకుగా కొనసాగిస్తున్నదని మేనేజింగ్ డైరెక్టరు ఒక ప్రకటనలో తెలియజేశారు.

పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా వేగేశ్వరపురం పంపింగ్ పథకంకింద 2,000 ఎకరాల ఆయకట్టుకు ఈ నెల 12 వ తేదీన కార్పొరేషన్ నీరు పారలేందని ఆ ప్రకటనలో ఆయన తెలియచేశారు. ఈ ఆయకట్టులోని మిగతా 4000 ఎకరాలను వచ్చే వసంత కాలంలో సాగుకు తీసుకువస్తారు.

వివిధ పథకాల కింద రాష్ట్రంలో ప్రతి సంవత్సరం 20,000 ఎకరాల ఆయకట్టు సాగులోకి తీసుకురావాలని ఈ కార్పొరేషన్ సంకల్పించిందని ప్రకటనలో వున్నది.

శ్రీ ఎం. ఆర్. అప్పారావు విదేశ పర్యటన

విశాఖపట్నం, సెప్టెంబరు 22—ఆంధ్ర యూనివర్శిటీ వైస్ ఛాన్సలరు శ్రీ ఎం. ఆర్. అప్పారావు 1976 ఫిబ్రవరిలో వెల్లింగ్టన్‌లో జరగనున్న కామన్వెల్త్ యూనివర్సిటీల మహాసభకు హాజరౌతారు.

అవసరమైతే ఈజిప్టు లేకుండా అరబ్‌ల యుద్ధం

సినాయ్ ఒప్పందంపై అరాఫత్ వ్యాఖ్య

బుడాపెస్ట్, సెప్టెంబరు 22—ఈజిప్టు - ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం కమ్యూనిస్టు దేశాలతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొనడానికి, అవసరమైతే ఈజిప్టు లేకుండానే పోరాటాన్ని కొనసాగించవలసిన అవసరం అరబ్ దేశాలకు కలదని స్పష్టం చేస్తున్నట్టు పాలస్తీనా విమోచనోద్యమ సంస్థ నాయకుడు అరాఫత్ స్పష్టంచేశారు.

ఆయన నిన్న ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ ఒప్పందంలో అమెరికా, ఇజ్రాయెల్ గొప్ప విజయం సాధించాయని, ఈజిప్టుకు మాత్రం కొంచెం ఎడారి భూమి లభించిందని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

తప్పు..తప్పు..తప్పు.. ఏమిటండీతప్పు.. అహా! ఏమిటీఅంటా! నాకుతెలియక అడుగుతాను, అస్తంతా నాసవతికొడుకు పేరరాని ఆయన నన్నూనాబిడ్డనూఅనాథల్ని చేస్తే ఆస్తివిషయంలోనేను జాగ్రత్తపడటం తప్పా! బిచ్చివాడో, మంచివాడో, నాచెప్పుచేతల్లోవుంటూ నామాటవింటున్న నాబిడ్డని (సవతి బిడ్డయినా) ఆమందు, యీమందుయిచ్చికుక్కనుచేసి వెంటతిప్పుకోవాలనుకున్న నాకోడలికిబుద్ధిచెప్పడంతప్పా! వంశప్రతిష్ఠనుమంటకలుపుతుందనిచెప్పడుమాటలే అయినాకోడల్ని జుట్టుపట్టుకొనియింట్లోంచివెళ్ళగొట్టటంతప్పా? అసలుఏదండీతప్పు! మనపెద్ద చెప్పేరుగాని బిచ్చోడిపెళ్ళి చూసినే చేసినతప్పేమిటో చెప్పండి అక్టోబర్ 3న ఓల్డ్‌రైటుగా ఒప్పుకుంటా! దుర్గమ్మ

(సూర్యకాంతం)

1975 సెప్టెంబర్ 23 మంగళవారం	1975 సెప్టెంబర్ 24 బుధవారం
శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద బ॥ తదియ: రా॥ 9-31 ఆశ్వని: రా॥ 12-08 వర్జ్యం: రా॥ 7-44 నుంచి 9.29 వరకు	శ్రీ రాక్షస నామ సంవత్సర భాద్రపద బ॥ చవితి: రా॥ 10-49 భరణి: రా॥ 1-58 వర్జ్యం: ఉ॥ 10-28 నుంచి 12-11 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

ఆహార రంగం

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా నిరుత్సాహకరంగా వున్న ఆహారధాన్యాల ఉత్పత్తి ఈ ఎడాది గరిష్ఠ స్థాయిని చేరుకోనున్నట్టు సర్వత్రా ఆశాభావం కానవస్తున్నది. దీనితో ఈమధ్య ఎంతో మెరుగుపడిన ధరల పరిస్థితి మరింత వేసులుబాటు కలిగించగలదన్న ఆశ కలుగుతున్నది.

1975-76 సంవత్సరంలో ఖరీఫ్, రాబీ సీజన్లకు కలిపి 11 కోట్ల 40 లక్షల టన్నుల ధాన్యాల ఉత్పత్తి జరగగలదని ప్రభుత్వం అంచనా వేస్తున్నది. ఇంతకుముందు ఒక సంవత్సరం సాధించిన గరిష్ఠ స్థాయి 10 కోట్ల 80 లక్షల టన్నులే కనుక, ఇది నిస్సందేహంగా ఆశావహమైన పరిస్థితి.

ఇది నిజమైనా, పూర్తిగా గర్వ కారణమని చెప్పదగిన పరిస్థితి కాదు. మనం పెట్టుకున్న లక్ష్యాల ప్రకారం 11 కోట్ల 40 లక్షల టన్నుల ఉత్పత్తిని 1973-74 సంవత్సరంలోనే సాధించి వుండవలసింది. కాని, అది సాధ్యం కాలేదు. ఆ తర్వాత సంవత్సరంలో పెట్టుకున్న లక్ష్యం 11 కోట్ల 80 లక్షల టన్నులు. అది కూడా విఫలమైంది. అందువల్ల ఈ ఏడాదిలో మనం సాధించనున్న ఉత్పత్తి రెండేళ్ళనాటి లక్ష్యంతో సమానమన్న విషయం ఈ సందర్భంలో గుర్తుంచుకోవాలి.

ఈ సంవత్సరమైనా ఈ గరిష్ఠస్థాయి ఉత్పత్తిని సాధించనుండడానికి ప్రధాన కారణం వర్షాల పరిస్థితి అనుకూలం కావడమే. ఎరువుల వాడకాన్ని ఎక్కువచేయడం, హెచ్చు దిగుబడినిచ్చే విత్తనాల వాడకాన్ని, విస్తీర్ణాన్ని ఎక్కువ చేయడం, ప్రభుత్వం ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి రైతులకు ప్రోత్సాహకరమైన సదుపాయాలు కల్పించడం కూడా ఈ విజయానికి తోడ్పడిన వనడంలో సందేహం లేదు.

ఆశాజనకమైన ఈ పరిస్థితిని గమనించి కావచ్చు, వ్యవసాయోత్పత్తుల ధరల నిర్ణయ సంఘం ఈ ఏడాది ఖరీఫ్ కాలంలో వరి ధాన్యం సేకరణ ధరలలో ఏమంత మార్పులు చేయలేదు. ముతక ధాన్యం ధరను అసలే మార్చలేదు. దాన్ని క్వింటాల్‌కు 74 రూపాయలుగానే మిగిల్చింది. ఈ సిఫారసులు పలువురు ముఖ్యమంత్రులకు అసంతృప్తి కలిగించడంలో ఆశ్చర్యం లేదు. సేకరణ ధరలను పెంచాలని వారిలో కొందరు కేంద్రాన్ని కోరడం జరిగింది కూడా.

కాని, ఇందుకు కేంద్రం అంగీకరిస్తుందని తోచదు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సోమవారంనాడు హైదరాబాదులో వెల్లడించినట్టు, సేకరణ ధరల హెచ్చింపుకు కేంద్రం తిరస్కరిస్తుందనే అనుకోవచ్చు. ఇటీవల ఒక సంవత్సరంగా గైకొన్న ఆర్థిక చర్యలవల్ల దేశంలో ఇన్‌ఫ్లేషన్ రేటును పూర్తిగా స్తంభింపజేయడం జరిగింది. ధరలు నిలకడగా వుంటున్నాయి, లేదా తగ్గుతున్నాయి. ఈ సమయంలో ఈ అభివృద్ధిని తారుమారు చేయగల ఏ చర్యకు కేంద్రం అంగీకరిస్తుందని భావించలేము.

ఇది ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వాలు ఎదుర్కొంటున్న సమస్యే. ఇటు రైతులకు లాభసాటి అయిన సేకరణ ధరలను, అటు పేదవర్గాలకు అందుబాటులో వుండే విక్రయ ధరలను సమన్వయం చేయడం చాలా క్లిష్టమైన పని. అయితే, సేకరణ ధరలను పెంచకపోయినా, వ్యవసాయపు ఖర్చులు తగ్గడానికి అనువైన చర్యలను ప్రభుత్వం గైకొంటే రైతుల అసంతృప్తిని చాలావరకు తొలగించవచ్చు.

ఈ ఏడాది ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఆహార ధాన్యోత్పత్తి గరిష్ఠ ప్రమాణాన్ని- సుమారు 90 లక్షల టన్నుల మేరకు- చేరుకోవచ్చునని అంచనా వేస్తున్నారు. ఇందుకు వాతావరణ పరిస్థితి అనుకూల్యమే కాక, ప్రభుత్వపు ప్రోత్సాహక చర్యలు కూడా కారణంగా పేర్కొనాలి. ఉత్పత్తి పెరిగినందున, రాష్ట్ర ప్రభుత్వం లెవీ విధానాన్ని అమలు చేయడంలో మంచి అనుభవం సంపాదించినందున రాష్ట్రానికి లక్ష్యంగా నిర్ణయించిన 10 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను సేకరించడం ఎంతో కష్టం కాబోదనే చెప్పవచ్చు.

సంక్షుప్త వార్తలు

బంగ్లాదేశ్‌లో ఆయుధాల పట్టివేతకు చర్యలు

కలకత్తా, సెప్టెంబర్ 22 — నిన్న ఉదయం వరకు బంగ్లాదేశ్‌లో చట్టవిరుద్ధంగా దాచుకొన్న ఆయుధాలను స్వాధీనం చేసుకొనడానికి దేశవ్యాప్తంగా ప్రారంభించిన అన్వేషణ ఫలితంగా మొత్తం 13 జిల్లాలలో 71 మంది అరెస్టుఅయినట్టు రేడియో బంగ్లాదేశ్ ప్రకటించింది.

పెద్ద ఎత్తున నాటుబాంబులు, ఆయుధాలు, తుపాకులు ఈ గాలింపులో దొరికినాయి.

కాక్సిటో పట్టణం ఎల్ ఎన్ ఎల్ ఎ కైవసం

కిన్షాసా, సెప్టెంబరు 22— కొండా పట్టణానికి ఉత్తరంగా 53 కిలోమీటర్ల దూరానవున్న కాక్సిటో పట్టణాన్ని ఎల్ ఎన్ ఎల్ ఎ దళాలు స్వాధీనం చేసుకొనట్టు అల్జా (ఎఫ్.ఎన్.ఎ.ఎ నైజీరియ విభాగం) నిన్న ప్రకటించింది.

బ్రిటన్‌కు సంకట పరిస్థితి

లండన్, సెప్టెంబరు 22—గార్బియా దీవినుంచి వెళ్ళిపోయిన వారు ఇటీవల చేసిన ప్రకటనలు బ్రిటిష్ ప్రభుత్వానికి సంకట పరిస్థితి తెచ్చిపెట్టినాయి.

వచ్చే వారం ఇక్కడ విదేశాంగ మంత్రితో మారిషస్ ప్రధాని శ్రీ శివ్‌సాగర్ రామ్ గులామ్ సంభాషణలు జరిపినపుడు నిర్వాసితులకు అదనపు పరిహారం ఇవ్వవలెనని కోరవచ్చు.

అన్‌జోవాన్‌లో కొమోరో సేనల ప్రవేశం

మొరోని, సెప్టెంబరు 22— హిందూ మహా సముద్రంలోని నాలు కొమోరో దీవులలో ఒకటైన అన్‌జోవాన్‌లోకి పారాచూట్స్‌తో కొమోరో దళాలు దిగినాయి.

మాజీ ప్రెసిడెంట్ అహ్మద్ అబ్దుల్లా అనుయాయులు అధికారాన్ని చేజిక్కించుకొనకుండా నిరోధించడానికి సేనల ప్రవేశం జరిగినట్టు అభిజ్ఞవర్గాలు పేర్కొన్నాయి.

పర్కులకు నేపాల్ ప్రభుత్వం హెచ్చరిక

ఖట్మండూ, సెప్టెంబరు 22— సరకులను తొమ్మిది వర్గాలుగా నిర్ణయించిన మేరకు ఆ లిస్టులో పేర్కొన్న సరకులపై 20 శాతం కంటె మించి లాభం తీసుకొనడానికి వీలులేదని నేపాల్ ప్రభుత్వం వర్తకులను హెచ్చరించింది.

నిత్యావసర వస్తువులు, మందులు, స్టేషనరీ, ఆట సామానులు భవన నిర్మాణానికి ఉపయోగించే సరకులు, రవాణా సాధనాలు, ఎలక్ట్రిక్ సామగ్రి, పత్రికలు ముడిసరకులు, పానీయాలపై లాభాలు 20 శాతం కంటె మించి వుండరాదని స్పష్టం చేసింది

చిలీ బహిష్కరణకు స్వీడన్ విజ్ఞాపన

స్టాక్‌హోం, సెప్టెంబర్ 22—చిలీని బహిష్కరించాలని ప్రపంచ దేశాలకు స్వీడిష్ ప్రధాని జెక్-ఒలోఫ్‌ఫెర్ట్ నిన్న అన్నారు.

మొక్కలకు పోషక పదార్థాలు—కొన్ని ముఖ్యమైన సూచనలు

మొక్కలకు కావలసిన వివిధ పోషక పదార్థాల గురించి, ముఖ్యపోషక పదార్థమైన నత్రజనిగురించి ఈవ్యాసంలో తెలుసుకుంటాము.

మానవులకు, జంతువులకువలె ఎదగడానికి, వృద్ధిపొందడానికి మొక్కలకు కూడా ఆహారం అవసరం. ఈ ఆహారం కొన్ని పోషక ధాతువులను కలిగివుంటుంది. వీటిలో 16 ధాతువులు మొక్కల పెరుగుదలకు ముఖ్యమైనవిగా గుర్తించబడినవి. అవి ఏమనగా: 1. కర్బనం(బొగ్గు). 2. ఉదజని (హైడ్రోజన్). 3. ప్రాణవాయువు (ఆక్సిజన్). 4. నత్రజని (నైట్రోజన్). 5. భాస్వరం (పోస్ఫరస్). 6. పొటాషియమ్. 7. సున్నం (కాల్షియం) 8. మెగ్నీషియం. 9. గంధకం (సల్ఫర్). 10. మేంగనీస్. 11. బోరాన్. 12. రాగి (కాపర్). 13. ఇనుము (ఐరన్). 14. తుత్తినాగం (జింక్). 15. క్లోరిన్. 16. మాలిబ్డినేమ్.

సాధారణంగా నీరు, గాలి, మొక్కలకు కావలసినంత ఉదజని, ప్రాణవాయువు, కర్బనాన్ని

పాడి పంటలు

అందజేస్తాయి. పోతే, మిగతా 13 ధాతువులు నేలనుంచి గాని, ఎరువుల రూపకంగా గాని మొక్కలకు లభ్యం కావలసిందే.

అన్ని భూములలోను ఈ ధాతువులు వున్నప్పటికీ, ఎక్కువ నేలలలో ఈ పోషక పదార్థాలు చాలినంతగా వుండవు. ఈ పోషక పదార్థాలను మూడు విధాలుగా విభజించవచ్చు.

ఎ) ముఖ్య పోషక పదార్థాలు: (ప్రైమరీ న్యూట్రిషెంట్స్) 1. నత్రజని. 2. భాస్వరం. 3. పొటాషియం

ఈ పోషక పదార్థాలు ఎక్కువ మోతాదులలో మొక్కలకు అవసరం.

బి) ఉప పోషక పదార్థాలు: (సెకండరీ ఎలిమెంట్స్) 1. సున్నం. 2. మెగ్నీషియం. 3. గంధకం.

ఈ పోషక పదార్థాలు తక్కువ మోతాదులలో మొక్కల పెరుగుదలకు అవసరం.

సి) సూక్ష్మపోషక పదార్థాలు. (మైక్రో-న్యూట్రిషెంట్స్) 1. మేంగనీస్. 2. బోరాను. 3. రాగి. 4. తుత్తినాగం. 5. ఇనుము. 6. మాలిబ్డినం. 7. క్లోరిన్.

బహుకొద్ది మోతాదులలో మొక్కలకు ఈ పోషకపదార్థాలు అవసరం.

మొక్కల పెరుగుదలకు ప్రతి పోషకపదార్థానికి ఒక ప్రత్యేక దాయిత్వం ప్రయోజనం వున్నది. కావలసినమేరకు ఏ పోషకపదార్థం లోపించినా, ఆ లోపాన్ని సరిదిద్దితేనేతప్ప మొక్కలు సక్రమంగా పెరుగవు. లేనప్పుడు మొక్కలు చచ్చిపోయే అవకాశంకూడా వుంటుంది.

కొన్ని నేలలలో ఒకటి రెండు పోషకపదార్థాలుగాని, మరికొన్ని నేలలలో ఎక్కువ పోషక పదార్థాలుగాని లోపించవచ్చు. ఆలోచించిన పోషక పదార్థాలను రసాయనికపు మిశ్రమాలుగా నేలలకు అందించవచ్చు. వీటినే రసాయనికపు పెరుపులు అంటారు. స్థూలపు నేంద్రియపు పెరుపులలో కూడా ఈ పోషక పదార్థాలు వుంటాయి. కాని, ఇది బహుస్వల్పమైన మోతాదులలో లభ్యమవుతాయి. భూమి సారాన్ని వృద్ధి చేయడానికి భూమిలో వున్న నేంద్రియ పదార్థం చాల ముఖ్యమైనది. దీని నుంచి మొక్కలకు కావలసిన నత్రజని, ఇతర పోషక పదార్థాలు లభ్యమవుతాయి. ఈ నేంద్రియ పదార్థం భూమిలో క్రుళ్ళడానికి, భూమిలో వున్న కీటాణువులు, బాక్టీరియా మొదలైన సూక్ష్మజీవులు ఈ క్రియకు దోహదం కలిగించడంవల్లనే ఈ నారం పెంపొందుతుంది.

ముఖ్య పోషక పదార్థాలు

1. నత్రజని: రంగు, వాసన లేని జడమైన వాయువు. గాలిలో అయిదింట నాలుగు పాళ్ళు నత్రజని వుంటుంది. కాని, అదంతలో మొక్కలకు పోషక పదార్థంగా ఉపయోగపడదు. గాలి నుంచి భూమికి నత్రజని రెండువిధాలుగా చేర్చబడుతుంది. వర్షపు నీటిద్వారాను, సూక్ష్మజీవుల ద్వారాను భూమికి నత్రజని చేర్చబడుతుంది.

శ్రీ గోనా రామారావు

జూన్ నెలలో ఐడే ప్రథమ పక్షంలో ఎక్కువ నత్రజని భూమిలో చేరుతుంది.

నత్రజనిని భూమిలో చేర్చే సూక్ష్మజీవుల వల్ల భూమిలో స్వాభావిక నత్రజని ఎక్కువగా లభిస్తుంది. మొక్కలు పోషక పదార్థంగా నత్రజనిని వినియోగించడమే కాక, ఎక్కువ నత్రజని భూమినుంచి ఇతర విధాలుగా పోతుంది. కొంత నత్రజని సూక్ష్మజీవులు, బాక్టీరియా క్రిములలో బంధించబడి వుంటాయి. ముఖ్యంగా మూడు విధాలుగా అనగా అమోనియా రూపంలోను, నత్రజనిరూపంలోను, నైట్రేట్‌ల రూపంలోను. భూమినుంచి నత్రజని పోవడంవల్ల భూమిలో నత్రజని లోపిస్తుంది.

నేంద్రియ రూపంలో భూమిలో వున్న నత్రజనికాని, బయటనుంచి నేంద్రియ పదార్థంగా భూమికి చేర్చినప్పుడు నత్రజని ప్రథమంగా అమోనియారూపంలోకి, తదుపరి నైట్రేట్ రూపంలోకి భూమిలో మార్పుచెందుతుంది. మొదటి మార్పును "అమోనిఫికేషన్"అని, రెండవ మార్పును "నైట్రిఫికేషన్" అని అంటారు. రెండు మార్పులను కలిపి నత్రజని "మినరలైజేషన్" అని అంటారు.

ఈ మార్పులు కలుగజేయడానికి భూమిలో వున్న సూక్ష్మజీవులు ఉపకరిస్తాయి. ఎక్కువ ఆమ్లంగల భూములలోను (యాసిడ్ సోయిల్సు) ఎక్కువ ఊరభూములలోను (అల్కలిన్ సోయిల్సు) నైట్రిఫికేషనుత్వరితగతిలో జరుగదు.

తక్కువ తేమగల పరిస్థితులలో కూడా నైట్రిఫికేషన్ చాలా తక్కువ స్థాయిలో జరుగుతుంది. భూమిలో వేసే నేంద్రియ పదార్థాలలో (ఆర్గానిక్ మేటర్) కర్బనం-నత్రజని నిష్పత్తి ఎక్కువగా వున్నప్పుడు నత్రజని మినరలైజేషను ఎక్కువకాలం పడుతుంది. తక్కువ స్థాయిలో నైట్రేట్‌లు తయారవుతాయి. కర్బనం-నత్రజని నిష్పత్తి తక్కువగా వున్నప్పుడు త్వరిత గతిని నత్రజని మినరలైజేషన్ సంభవిస్తుంది. ఎక్కువ నైట్రేట్‌లు భూమిలో తయారవుతాయి. కర్బనం-నత్రజని నిష్పత్తి 17 కి తక్కువగా వున్నప్పుడే భూమిలో నత్రజని మినరలైజేషన్ సంభవిస్తుంది. ఈ నిష్పత్తి 33 కు పైగా వున్నప్పుడు భూమిలో నత్రజని లోపం ఏర్పడుతుంది. నైట్రేట్‌ల ఉత్పత్తి భూమిలోగల నేంద్రియ నత్రజనిపై ఆధారపడి వుంటుంది.

భూమిలో నత్రజని ఎక్కువగా వున్నప్పుడు, నైట్రేటులు ఏర్పడడం ఎక్కువ స్థాయిలో జరగడంవల్ల భూనారక పెంపొందుతుంది. ఎంబలు బాగా పండుతాయి. ఇందుకు మొక్కలకు నత్రజనిని అందుబాటు పోషక పదార్థంగా" (ఎవైలబుల్ నైట్రోజన్) పుండడానికి భూమిలోని మొత్తం నత్రజని (టోటల్ సోయిల్ నైట్రోజన్) ఎక్కువ స్థాయిలో వుండాలి.

భూమిలో నైట్రేట్ ఘనీభవించడానికి సాగు పద్ధతులు, నేంద్రియపు పెరుపులు, రసాయనికపు పెరుపులు వేసే విధానాలపైన, ఎండ పండించే పద్ధతులపైన ఆధారపడి వుంటాయి. నేద్యం పద్ధతులలో భూమిలోవున్న తేమ చాలా ముఖ్యం. మురుగు బయటకుపోకుండా నీరు నిలువవుండే భూములలో నైట్రేట్‌లు తయారు కావడం తక్కువ. అలాగే భూములలో తేమ బాగా ఆరిపోయి పైరు ఎండుదలచూపే స్థితిలో కూడా నైట్రేట్ భూమిలో ఏర్పడదు. చేనే ఎరువుల మోతాదులు, రకాలనుబట్టి, భూమిలో నత్రజని మినరలైజేషన్ పద్ధతి మారుతున్నది.

భూమిని దున్ని తయారుచేయడం, పైరు వరుసల మధ్య అంతర కృషి చేయడంవల్ల భూమిని అదనులో సరియైన ఎదనుకు తేవడం వల్ల, భూమి గుల్లబారి గాలి పారడానికి అదును ఏర్పడడంవల్ల భూమిలో నైట్రేట్‌లు ఎక్కువగా ఏర్పడుతాయి. శీతోష్ణస్థితి, ముఖ్యంగా వర్షపాతం, ఉష్ణోగ్రత భూమిలోని నేంద్రియపదార్థం, నత్రజని స్థితిని స్థిరపరచుతాయి. చల్లని తేమగల ప్రదేశాలలో భూమిలో ఎక్కువ నేంద్రియ

(మిగతా 4వ పేజీలో)

కాకినాడ లేఖ

జనరల్ ఆస్పత్రిలో కోబాల్ట్ యంత్రానికి భవనం అవశ్యకత

వైద్య విద్యలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులుగల ప్రభుత్వ ఆస్పత్రిలో క్యాన్సర్ రోగులకు వైద్యం చేయడానికి వీలయిన "సెలిరోథాల్టు" మిషన్‌ను ప్రభుత్వం సరఫరాచేసి నాలుగు మాసాలు కావస్తున్నా దాని ఉపయోగం ప్రజలకు లభించడంలేదంటే ఆ ఎక్విప్‌మెంటుకు తగిన భవన నిర్మాణం జరగకపోవడంవల్లనే. ఈ భవన నిర్మాణం గురించి ప్రతిపాదనలు, ప్లాను తయారుచేసి ప్రభుత్వానికి లోగడనే పంపినట్టు, ఈ విషయమై ప్రభుత్వంలో అనేక పర్యాయాలు సంప్రతింపులు జరుపుతున్నట్టు ఆస్పత్రి అధికారులు తెలియచేశారు.

కాకినాడ పట్టణం తూర్పుగోదావరి జిల్లా ముఖ్య పట్టణంగా ఒక ప్రాముఖ్యతను సంతరించుకున్నది. లంతేగాక సంవత్సరానికి పందమంది వరకు వైద్య విద్యార్థులను డాక్టరు పట్టాలను ప్రసాదిస్తున్న రంగరాయ మెడికల్ కాలేజీ వంటి ఉన్నత వైద్య విద్యాలయం కలిగిన పట్టణం కాకినాడ. కాకినాడ ప్రభుత్వ ఆస్పత్రి కూడ 880 పడకలు కలిగి, వైద్య విధానంలో అత్యంత ఆధునిక సదుపాయాలు కలిగి, సమర్థవంతమైన డాక్టరు కలిగి వుంది. ఆస్పత్రి సూపరింటెండెంటుగా డాక్టరు సూతక్కి వెంకటేశ్వరరావు ఎడవీ స్వీకారం చేసిన తర్వాత ఆస్పత్రిలో లోగడ జరిచెయబడుండా మూలపడివున్న 'డీప్ ఎక్సురే ప్లాంటు' తదితర పరికరాలను వినియోగంలోకి తీసుకొనివచ్చారు. రోజుకు ఈ ఆస్పత్రికి కాకినాడ పట్టణంలోనివారేగాక చుట్టుప్రక్కల గ్రామాలనుంచి, మొత్తం జిల్లానుంచి, చుట్టుప్రక్కల జిల్లాలనుంచికూడ వస్తూంటారు. ఈ ఆస్పత్రిలో శస్త్రచికిత్సా నిపుణులు, మెడికల్ ఎక్స్‌పర్టులుకూడ వున్నారు. చెవి, ముక్కు, కన్ను, గొంతు వ్యాధులు, క్యాన్సర్, టి. బి. కుష్ఠు, గుండెనొప్పి, డయాబటిక్స్ వంటి అన్ని రోగాల చికిత్సకు వైద్య సదుపాయం, అనుభవనీయులైన వైద్యులున్నారు. వైద్యవిద్యార్థులకు శిక్షణకు అనువైన అన్ని విధాలుగా వున్నాయి.

క్యాన్సర్‌వ్యాధి చికిత్సకు "కోబాల్టు మెషీను" కాకినాడ ఆసుపత్రికి మంజూరుచేయడంలో ఆస్పత్రి తరపున డాక్టర్ సూతక్కి వెంకటేశ్వరరావు శ్రద్ధతీసుకొంటే ప్రజల తరపున శాసన సభ్యురాలు శ్రీమతి గాదం కమలాదేవి నిర్విరామకృషి చేశారు. తాను వ్యక్తిగతంగానే గాక తనతోటి శాసన సభ్యులు 18 మంది శాసనసభ్యులతో శ్రీమతి కమలాదేవి ముఖ్యమంత్రికి సంయుక్తంగా విజ్ఞాపనపత్రం సమర్పించారు దాని ఫలితంగానే ఈ యంత్రాన్ని ప్రభుత్వం మంజూరుచేసింది. అయితే తగిన వసతి లేకపోవడం వల్ల అది నిరుపయోగంగా వుంది. జిల్లాలోని, చుట్టుప్రక్కల ప్రాంతాలనుంచి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నిరుపేదలు కాకినాడకువస్తే ఈ కారణంగా వైద్య సదుపాయం పొందలేకుండా వున్నారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే "కోబాల్టు మెషీను"కు భవన నిర్మాణాన్ని చేపట్టి దాని ఉపయోగం పొందేలా చేయగలదని ప్రజలు ఆశిస్తున్నారు.

—"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి

కళావని

శ్రీమతి సీతా రాజన్ కచేరీ

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా రామకృష్ణ భజన సభవారు విజయవాడ రోటరీ ఆడిటోరియంలో 21వ తేదీ ఆదివారం ఏర్పాటుచేసిన శ్రీమతి సీతారాజన్ గాత్ర కచేరీ శ్రోతలను అమితంగా రంజింపజేసింది. శ్రీమతి రాజన్ ప్రసిద్ధ విద్వాంసులు 'శ్రీ నెమ్మంగుడి' శిష్యురాలు. ఆమె చక్కని బాణీకి కృతిపక్వమైన ఆమె మధుర గాత్రం తోడై నందువల్ల రసికులకు 'సంగీతపు విందు' లభించిందని చెప్పవచ్చు. ప్రక్క వాద్యాలు కూడా శ్రీ కళాకారులే నిర్వహించడం ఒక విశేషం.

హంసధ్వని రాగంలో "వినాయకా" కృతితో తన కచేరీ ప్రారంభించి. శ్రీమతి రాజన్ వెంటనే వరాళి రాగాన్ని శ్రవణపేయంగా ఆలాపించారు. ఈ రాగాలాపనలో మర్యాద కాలం, పైకాల సంగతులు ఆమె గాత్రంలో ఎలలా ఆర్తిగా ధ్వనించాయి. కుమారి మంగతాయారు కూడా తీరాగం వయొలిన్‌పై సొంపుగా వాయించారు. ఇందులో "శేషాచలనాయకం" కృతి తరణంపట్ల నెరవు, స్వరం వినిపించారామె వసంత ముఖారి రాగాలలో తమిళ కీర్తనలు పాడిన తదుపరి శ్రీమతి రాజన్ కళ్యాణి రాగం ఆలపించి,"బిరానబ్రోవ యిదే" కృతిపాడి, నెరవు స్వరం ప్రదర్శించారు. ప్రధానాంశంగా ఆమె "కాంభోజి"లోని "ఎవరి మాట" అన్న త్యాగిరాజకృతి గానం చేశారు. రాగాలాపన, కృతి, స్వరం కూడా నిండుగా, రక్తిగా ఉన్నాయి. కుమారి మంగతాయారు కూడా కాంభోజి రసవంతంగా వాయించారు. శ్రీమతి రాజన్ లయ ఇంకా పటిష్ఠంగా వుండాలి. అక్కడక్కడ ఈ లోపం ముఖ్యంగా కుమారి సుమతి తని వాయించనపుడు వ్యక్తమయింది.

కాంభోజి కృతి చివర కుమారి సుమతి "తని" వాయించారు. కీర్తనలను, స్వరకల్పనను కూడా కుమారి సుమతి మృదంగానుసరణ చాలా స్పష్టంగా, మృదువుగా, విన్యాసపూర్వకంగావుంది. గాయనురాలికి తక్కిని ఉత్సాహభరితమైన సహకారాన్ని యిచ్చారు కుమారి మంగతాయారు, కుమారి సుమతి. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథి శ్రీమతి చల్లా కామేశ్వరమ్మ.

శ్రీమతి రాజన్ కచేరీ చివర దర్బారీకానడరాగంలో ఒక 'మీరాభజన్'. తల్లాన మొదలై నవి గానంచేశారు. అప్యాయతం రక్తికట్టిన కచ్చేరి ఇది.

—"మోహన"

విజయవాడ లయన్స్ క్లబ్‌చే ఉచిత నేత్రచికిత్సా శిబిరం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబరు 22—వచ్చే నెల ఒకటవ తేదీనుంచి ఒకటవ టౌన్‌లోని ఎస్ కె.పి.వి.వి. హిందూ హైస్కూలు ఆవరణలో విజయవాడ లయన్స్ క్లబ్ ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహించనున్నది. రెండవ తేదీనుంచి రోగులపరీక్ష ప్రారంభమవుతుంది.

ప్రభుత్వ ఆసుపత్రి సంచార నేత్ర చికిత్సా విభాగం సహకారంతో ఈశిబిరం నిర్వహించాలని లయన్స్‌క్లబ్ తలపెట్టింది. 25 వేల రూపాయలు వ్యయం కాగల ఈ శిబిరాలలో దాదాపు 150 ఆపరేషన్‌లు చేయాలని క్లబ్ సంకల్పించింది. శిబిరం 12 రోజులపాటు సాగుతుంది.

లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ తొండెపు వెంకట హనుమంతరావు, శ్రీ ఎర్నేని రామకృష్ణబాబు నేటి ఉదయం విలేకరులకు క్లబ్ కార్యకలాపాలను వివరిస్తూ ఈ సంగతి చెప్పారు.

ఒకటవ టౌన్‌లోని బ్రాహ్మణ వీధిలో రెండున్నర లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న తేలుగుంట్ల విశ్వనాథం కనకరత్నమ్మ బాలికోన్నత లయన్స్ హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల ప్రస్తుతం నిర్మాణంలో వున్నదని వారు తెలిపారు.

తేంప్రోలు రాజా హైస్కూలులో ప్రతి ఆదివారం శిశువుల ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం ప్రోత్సాహకరంగా వున్నదని, దీనిని పూర్తి స్థాయి ఆసుపత్రిగా అభివృద్ధి చేసే ఉద్దేశం వున్నదని శ్రీ హనుమంతరావు చెప్పారు. అవసరమైనవారికి ఆప్టిజన్ సిలిండర్లు అందజేసే కార్యక్రమాన్ని శ్రీ రామకృష్ణబాబు సమర్థంగా నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు.

పేదలైన స్త్రీలకు ఉపాధి కల్పించడం కోసం ఉచితంగాను, ద్యాంతల ద్వారా వాయిదా పద్ధతిపై కుట్టు మెషీన్‌లను క్లబ్ యిస్తున్నదని శ్రీ హనుమంతరావు చెప్పారు. పట్టణంలో మూడు కుట్టుపని శిక్షణ కేంద్రాలను క్లబ్ నిర్వహిస్తున్నదని ఆయన చెప్పారు.

ఫిర్యాదుల విచారణలో ప్రెస్ కౌన్సిల్ అధికారం

శ్రీ వర్గీస్ కేసులో మేనేజ్‌మెంట్ పిటిషన్ తోసివేస్తూ ఢిల్లీ హైకోర్టు ధ్రువీకరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22 — ఫిర్యాదుల విచారణలో ప్రెస్‌కౌన్సిల్ అధికారాన్ని సవాలుచేస్తూ శ్రీ కె. కె. బిర్లా దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను నేడు ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది.

శ్రీ వర్గీస్ కేసుపై విచారణ జరపడానికి ఇండియా ప్రెస్‌కౌన్సిల్‌కు అధికారం వున్నదని హైకోర్టు నిర్ణయించింది.

మేనేజిమెంట్ తర్యవల్ల పత్రికా సంపాదకుని స్వాతంత్ర్యానికి భంగం వాటిల్లినదనే ఫిర్యాదు వచ్చినప్పుడు, దాన్ని గురించి ఇండియా ప్రెస్ కౌన్సిల్ విచారణ జరపవచ్చునని కోర్టు స్పష్టం చేసింది.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ టి. వి. ఆర్. తాతాచారి, న్యాయమూర్తి శ్రీ ఎస్. ఎస్. చాహ ఒక పత్రికా సంపాదకుని సర్వీసులను రద్దుచేయడంలో పత్రికా స్వాతంత్ర్యానికి భంగకరంగా ఏలుకు ఉడిని ఉపయోగించడం జరిగిందనే ఫిర్యాదు వచ్చినప్పుడు ప్రెస్‌కౌన్సిల్ దానిని గురించి విచారణజరపడం చట్ట సమ్మతం కాగలదని విశదీకరించారు.

పత్రికా సంపాదకులు సభ్యులుగా వున్న కారణంగా తన విచారణాధికారాన్ని ప్రెస్ కౌన్సిల్ కోల్పోలేదని, ఈ సంస్థలో భాగస్వాములుగా వున్నందున పత్రికా సంపాదకులు ఎట్టి ఆపక్షతకు లోను కాజాలరని కోర్టు స్పష్టంచేసింది.

శ్రీ వర్గీస్ కేసు విచారణ జరపడంలో ప్రెస్ కౌన్సిల్ చైర్మన్‌గా వున్న న్యాయమూర్తి శ్రీ ఎస్. రాజగోపాల అయ్యంగార్ పక్షపాత వైఖరి అవలంబిస్తున్నారనే వాదాన్ని కూడా కోర్టు తిరస్కరించింది.

12 నాటు బాంబులు, తుపాకుల స్వాధీనం

కోడికొండ, సెప్టెంబరు 22—కొడికొండ జిల్లా బలుసీకి చెందవలోని కొన్ని ఇళ్ళపై పోలీసులు ఆకస్మిక దాడులుచేసి 12 నాటు బాంబులు, లైసెన్సులు లేని తుపాకులను స్వాధీనపరచుకున్నారు. అయుధాల చట్టం ప్రకారం ఈ సందర్భంగా 12 మంది వ్యక్తులను అరెస్టుచేసినట్టు పోలీసులు నిన్న చెప్పారు.

కాలనీల రిజిస్ట్రేషన్: స్టాంపు డ్యూటీ మినహాయింపు

గుంటూరులో ఎన్.జి.ఓ.లు కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ 1970 లో స్థాపించుకొన్నారు. స్థలసేకరణ అతి కష్ట దశలో జరిగినది. అంతలో ల్యాండ్ సీలింగ్ యాక్టు రావడంవల్ల కాలయాపన జరిగినది అప్పటి ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ సరీన్ శంకుస్థాపన చేయగా నాటి కలెక్టరు శ్రీ జయభారత రెడ్డి ఎంతగానో సహకారం అందించారు.

1975 లో స్టాంపు డ్యూటీకట్టి సొసైటీ పరిధి రిజిస్ట్రేషను చేయించుకొనడం జరిగినది సభ్యులకు విడివిడిగా రిజిస్ట్రేషన్ చేయబోయే సరికి ప్రభుత్వం అకస్మికంగా గత నెల 16 వ తేదీ నుంచి సైట్ రేటును పెంచుతూ స్టాంపు డ్యూటీ ఎక్కువ చేసినది. ఈ విధంగా చేయడంవల్ల గోరుచుట్టు మీద రోకటిపోటుగా అసలే ఆర్థిక ఇబ్బందులకు గురయిన ఎన్. జి. ఓ. ల సొసైటీకి మరింత భారంగా తయారయినది.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కడచిన డిసెంబరులో ఖమ్మం ఉద్యోగుల కాలనీ ప్రారంభోత్సవం సందర్భంలో స్టాంపు డ్యూటీ రిజిస్ట్రేషన్ మినహాయింపులు కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీలకు ఇవ్వగలమని వాగ్దానం చేశారు.

వాగ్దానం మేర

విదేశాల వ్యవహారాలలో అమెరికా జోక్యానికి ఆస్కారం: ప్రెసిడెంట్ ఫోర్డ్ వ్యాఖ్య

వాలోఆల్టో, సెప్టెంబరు 22— ఇతర దేశాల ఆంతరంగికి వ్యవహారాలలో అమెరికా జోక్యం చేసుకొనగల అవకాశాలను తాను లోపింపచేయగలనని ప్రెసిడెంట్ ఫోర్డు స్పష్టం చేశారు.

స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో న్యాయశాస్త్రాన్ని అధ్యయనంచేసే విద్యార్థులు వేసిన ఒక ప్రశ్నకు సమాధానంగా ఇంకా ఇలా అన్నారు.

"మన దేశభద్రత కోసం విదేశాల ఆంతరంగిక వ్యవహారాలలో జోక్యం చేసుకొనడాన్ని ఆగ్రహ తగా పరిశీలించారి.

"ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని మరొక దేశం వ్యవహారాలలో జోక్యం చేసుకోవడం అన్న అంశం నేనిక్కడ బహిరంగంగా వ్యాఖ్యానింపదానికి వీలు లేనిది."

అమెరికా విదేశాంగ విధానంలోని కొన్ని అంశాలకు వ్యతిరేకంగా 200 మంది విద్యార్థులు సంతకాలుచేసి ప్రెసిడెంట్‌కు ఒక పిటిషన్ దాఖలు చేశారు.

వర్చిమాసియాలోని ఏ దేశానికి అణ్వాయుధ శక్తిని ఇచ్చే ఆలోచన ప్రస్తుతంలో అమెరికాకు లేదని ప్రెసిడెంట్ ఫోర్డ్ హామీ ఇచ్చారు.

అణ్వాయుధాలను తీసుకొనిపోగల రాకెట్లను అమెరికా విక్రయించే అవకాశాలు కలవన్న వదంతులను ప్రస్తావనగా ప్రెసిడెంట్ అలా వివరించారు.

30 వ తేదీ నుంచి గోదావరి ఎక్స్‌ప్రెస్ వేళలలో మార్పులు

డీజిల్ ఇంజన్‌ను ప్రవేశపెట్టిన ఫలితంగా

("ఆంధ్రజ్యోతి" వతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21— హైదరాబాద్–వాల్తేర్ మధ్య నడిచే 8/9 గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 30వ తేదీ నుంచి డీజిల్ ఇంజన్‌తో నడుపుతారు.

30వ తేదీన హైదరాబాద్‌లో రైల్వేశాఖ మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి ప్రారంభోత్సవం చేస్తారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అధ్యక్షత వహించవచ్చు.

30 వ తేదీ నుంచి నెంబరు ఎనిమిది గోదావరి ఎక్స్‌ప్రెస్ హైదరాబాద్ నుంచి రాత్రి 17–15 గంటలకు బయలుదేరుతుంది. అనగా ఇప్పుడు బయలుదేరే టైము కంటే గంట అయిదు నిముషాలు ఆలస్యంగా బయలుదేరుతుంది. వాల్తేరు మరునాటి ఉదయం 8–30కి చేరుకొంటుంది.

అక్టోబరు ఒకటి నుంచి గోదావరి ఎక్స్‌ప్రెస్ వాల్తేరు నుంచి సాయంత్రం 5–30 కి బయలుదేరుతుంది. అనగా ప్రస్తుతం టైము కంటె గంటంబావు ముందుగా బయలుదేరి మరునాటి ఉదయం 7–20 గంటలకు హైదరాబాద్ చేరుతుంది. అనగా ఇప్పటికంటె రెండు గంటలు ముందుగా చేరుతుందన్నమాట.

ఉదయం 6–30 గంటలకే సికిందరాబాద్ వస్తుంది. కనుక ఢిల్లీకి విమానంలో వెళ్ళే ప్రయాణీకులకు వీలుకలుగుతుంది.

ఇప్పుడువున్న స్టీమ్ ఇంజన్ల ప్రయాణంతో పోల్చినట్లయితే డీజిల్ ఇంజన్ల వల్ల ప్రయాణకాలం గంట 15 నిముషాలు తగ్గుతుంది. హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణంలో 45 నిముషాలు తగ్గుతుంది.

సికిందరాబాద్‌లో దొంగల ముఠా నాయకుని అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22—సికిందరాబాద్‌లో రాత్రిపూట దారినపోయే వారిని కత్తితో బెదరించి నిలువుదోపిడీ చేసే దొంగలముఠా నాయకుడు బషీర్ అనే యువకుని స్థానిక పౌరులు మొన్న పట్టుకున్నారు.

పద్మారావునగర్‌లో బషీర్ తన ముగ్గురు సహచరులతో కలసి నరసింగరావు అనే హెయిర్ డ్రెస్సర్‌ను కత్తితో బెదరించగా అదే దారిలో పోతున్న మరొక వ్యక్తి దూరం నుంచి పరిస్థితి గమనించి కేకలు వేయగా వారు పారిపోయారు.

బషీర్ మాత్రం ఒక గృహం ఆవరణలో తలదాచుకోగా గృహస్థులు చూచి "దొంగ దొంగ అని కేకలు వేశారట. అతను అక్కడ నుంచి పారిపోయేందుకు ప్రయత్నించగా చుట్టుప్రక్కల ఇళ్ళవారు వచ్చి బషీర్‌ను పట్టుకొని అప్పుడే అక్కడికి వచ్చిన పోలీసులకు అప్పగించారు.

బషీర్ ఆధ్వర్యంలో మరొక ముఠా కూడా ఇలాంటి దోపిడీలు చేస్తున్నదని పోలీసు ఉన్నతాధికారి తెలియజేశారు.

సికిందరాబాద్‌లో వలు దొంగతనాలకు, దారి దోపిడీలకు ఈ రెండు ముఠాలు కారణమని పోలీసులు భావిస్తున్నారు.

నేర విభాగం అసిస్టెంట్ కమిషనర్ శ్రీ పి. వి. శేషగిరిరావు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ అన్సారి, డిటెక్టివ్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేంద్రరెడ్డి కేసును దర్యాప్తుచేస్తున్నారు.

గంజాయి విక్రయించిన నేరానికి గుంటూరులో ముగ్గురి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 21— గుంటూరు కొత్తపేట పోలీసు స్టేషన్ సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి. ఎస్. ఎస్. మూర్తి నేటి సాయంత్రం నిర్వహించిన తోళ్ళపాలెం అగ్రహారంలో దాడి జరిపి 500 గ్రాముల గంజాయి విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

పిన్నకోట వెంకటేశ్వర్లు, చక్రాల రామారావు, కలవకొల్లు రామయ్యలు అరెస్టు అయ్యారు.

అక్టోబరు ఒకటిన స్వచ్ఛంద రక్తదాన దినోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11—వచ్చేనెల ఒకటవ తేదీన స్వచ్ఛంద రక్తదాన దినోత్సవంగా జరపాలని. తద్వారా రక్తదాన అవశ్యకతను ప్రజలు గుర్తించేలా చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ప్రజలకు ఉద్బోధించారు.

ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న సంస్థకు పంపిన సందేశంలో ఆయన పై విధంగా అన్నారు.

పిడుగుపడి ఒకరి మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 22— చిత్తూరు జిల్లా ఉయ్యాలమిట్ట గ్రామం సమీపాన పిడుగుపడి ఒకరు మరణించారు. మరి ఇద్దరు గాయపడ్డారు.



న్యూఢిల్లీలో సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్యాల ప్రచారకుల మహాసభలో ప్రసంగిస్తున్న ప్రధాని ఇందిరాగాంధి

ఆర్థిక కార్యక్రమం అమలులో పంచాయతీరాజ్ సంస్థల ప్రాధాన్యం

రాష్ట్ర ముఖ్యమంత్రులకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21— నూతన ఆర్థిక కార్యక్రమం అమలులో క్రింది స్థాయిలో పంచాయతీ రాజ్యసంస్థలకు సముచిత స్థానం కల్పించాలని కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్ మంత్రిత్వశాఖ రాష్ట్రాలను కోరింది.

ఈ కార్యక్రమంలో వివిధాంశాలు గ్రామాలకు సంబంధించినవిగనుక, దానిని అమలు జరపడంలో పంచాయతీరాజ్ సంస్థలు కీలకపాత్ర నిర్వహించగలవని రాష్ట్ర ముఖ్యమంత్రులకు పంపిన లేఖలో కేంద్ర వ్యవసాయ శాఖ సహాయం మంత్రి షా నవాజ్‌ఖాన్ సూచించారు.

నూతన ఆర్థిక కార్యక్రమంలో తలపెట్టిన సామాజిక ఆర్థిక పరివర్తనానికి ఉద్దేశపూర్వకంగా అవరోధం కల్పించే పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రతినిధుల చర్య గైకొనడానికి వెనుకాడరాదని ఆయన అన్నాడు.

పంచాయతీరాజ్ వ్యవస్థ రజతోత్సవం సందర్భంగా అఖిల భారత పంచాయతీ పరిషత్ రూపొందించిన కార్యక్రమాన్ని తప్పు లేఖతోపాటు ఆయన పంపించారు.

ఈ కార్యక్రమాన్ని అమలు జరపదానికై ముఖ్యమంత్రుల అధ్యక్షతన రాష్ట్ర స్థాయి కమిటీల ఏర్పాటునుకూడా ఆయన సూచించాడు.

అక్టోబర్ 2 నుంచి సమగ్ర శిశు సంక్షేమ పథకం అమలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— శిశువుల అభివృద్ధికి సమగ్రమైన పథకాన్ని అక్టోబర్ రెండవ తేదీనుంచి ప్రారంభించనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

ప్రారంభదశలో ప్రయోగాత్మకంగా దేశంలో వివిధ ప్రాంతాలలోని 30 సమితులలో ఈ పథకాన్ని అమలుజరుపుతారు.

ఆర్థిక వ్యవస్థ పటిష్టతకు సమగ్ర పరిశీలన

శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

మద్రాసు, సెప్టెంబరు 21— దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టంచేసే లక్ష్యంతో ఇప్పుడిప్పుడే కోలుకొంటున్న ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన వివిధ అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడు ప్రకటించారు.

నవంబరులో పారిశ్రామికవేత్తలు, వర్తకులు, తదితరవర్గాల ప్రతినిధులతో సమావేశాన్ని ఏర్పాటు చేయగలనని అన్నారు.

పాఠ్యగ్రంథాలకై జాతీయ సంస్థ

ఢిల్లీ సదస్సు సూచన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 21— సెక్యులరిజం, సోషలిజం, ప్రజాస్వామ్యం ఆదర్శాలను ప్రచారం చేయడానికై కాలేజీ, విశ్వవిద్యాలయాల పాఠ్యగ్రంథాల తయారీకి జాతీయ సంస్థను ఏర్పాటు చేయడం గురించి ప్రభుత్వం పరిశీలించాలని విద్యావేత్తల అఖిలభారత సదస్సు సూచించింది.

ఈ మూడు ఆదర్శాలను కట్టుబడే ప్రఖ్యాత విద్యావేత్తలతో రేడియో, టెలివిజన్‌లకు సలహా మండలిని ఏర్పాటు చేయాలని కూడా సిఫారసు చేసింది.

సంస్కృత భాషావ్యాప్తికి ఐదు కోట్లు కేటాయింపు

హైదరాబాద్, సెప్టెంబర్ 21— అయిదవ ప్రణాళిక కాలంలో సంస్కృత భాషావ్యాప్తికి అయిదు కోట్ల రూపాయలను కేంద్రప్రభుత్వం కేటాయించినదని కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ డి. పి. యాదవ్ నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ యాదవ్ వెల్లడి

(1వ పేజీ తరువాయి)

గనుల ప్రాంతాలను అభివృద్ధి పర్చడానికిగాను ప్రభుత్వం ఇటీవల పెంచిన పన్నును వినియోగించడానికి ప్రభుత్వం ఆలోచించగలదని అన్నారు.

శాసనసభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టులో పనిని రోజుకు అయిదు వందల టన్నులకు పెంచాలని, మంచినీటి సరఫరాకు గొట్టపు బావులను త్రవ్వాలని సూచించారు.

కేంద్ర గనుల కార్మికులకు ఇస్తున్న వేతనాలనే అగ్నిగుండాల కార్మికులకు కూడా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

హిందుస్థాన్ కాపర్‌సర్వేట్ లిమిటెడ్ చైర్మన్ శ్రీ డి. కె. ఠాగోర్ మాట్లాడుతూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్, రాష్ట్ర ప్రభుత్వ సహాయం లేకుండగలదని అన్నారు.

ప్రాజెక్టు జనరల్ మేనేజర్ శ్రీ వి. ఎస్. విజయ రాఘవన్ అగ్నిగుండాల ప్రాజెక్టు వివరాలను వివరిస్తూ వందన సమర్పణ చేశారు.

ఉద్యోగుల తరపున ప్రధాన మంత్రికి పరద బారితుల సహాయనిధికి ఆయన కొంత మొత్తాన్ని అందజేశారు.

అయిదవ ప్రణాళికలో ఆంధ్ర యూనివర్శిటీకి 120 లక్షలు

అభివృద్ధి కార్యక్రమాలకు యు.జి.సి. మంజూరు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, సెప్టెంబరు 21— అయిదవప్రణాళికాకాలంలో ఆంధ్ర యూనివర్శిటీ అభివృద్ధి ప్రణాళికపై కోటి 20 లక్షల రూపాయలు యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ మంజూరుచేసినట్టు నిండి కేటు నేడు తెలియచ్చింది.

అభివృద్ధి కార్యక్రమాలలో యు.జి.సి. వాటా 90 లక్షలు పుంటుందని. మిగిలిన మొత్తాన్ని సత్వరమే మంజూరు చేయవలసిందని రాష్ట్ర ప్రభుత్వాన్ని యూనివర్శిటీ కోరినట్టు తెలుస్తున్నది.

మంజూరుఅయిన మొత్తంలో 20 లక్షలు భవనాల నిర్మాణానికి, 23 లక్షలు శాస్త్రీయపరికరాల కొనుగోలుకు, 11లక్షలు పుస్తకాల కొనుగోలుకు వెచ్చిస్తారు.

పెరిష్టమైన పరిశోధనలు జరగడానికి గాను యూనివర్శిటీలో పున్న సౌకర్యాలను పెంపొందించేందుకు అంతర్ విశ్వవిద్యాలయం ప్రాతిపదికగా "రాష్ట్ర పరిశోధన గ్రంథాల" ప్రచురణకు యు. జి. సి. అరు విశ్వవిద్యాలయాలను ఎన్నిక చేసింది. వాటిలో ఆంధ్ర యూనివర్శిటీ ఒకటి.

గుంటూరులోని పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరీ అభివృద్ధి కార్యక్రమానికు 50 లక్షలు యు.జి.సి. మంజూరు చేసింది.

యూనివర్శిటీలో పనిచేస్తున్న 1500 మంది అధ్యాపకేతర సిబ్బందికి కరవు భత్యం విరిసించేసిన వేతనాలను వర్తింపజేయడానికి నిండికేట్ అంగీకరించింది.

అధ్యాపక సిబ్బందికి యు.జి.సి. వేతనాలను అమలుపర్చే విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన నిండికేట్ ఎదురు చూస్తున్నది.

ఓపెన్ యూనివర్శిటీఏర్పడనున్నందువల్ల కంప్యూటెడ్ కోర్సులలో అర్హుడైన పద్ధతిని సరళం చేయాలన్న ప్రతిపాదనను యు. జి. సి. ఆమోదించింది. ఫలితంగా ఇంతకు పూర్వం ఎలాంటి పరీక్ష పాస్ కావలసిన అవసరం లేకుండానే బి. ఎ., బి.కాం., పి. యు. సి. కోర్సులు చేపట్టే అవకాశంపుంది.

ఎంట్రెన్స్ పరీక్ష ప్రాతిపదికగా, 20 సీనియర్ వయస్సుగా అడ్మిషన్లు పుంటాయి.

కొత్తగా స్కూల్స్

భౌతిక పరిసరాలు, సముద్ర శాస్త్రం ఎరికరాల సర్వేసింగ్ లేబొరేటరీలో ప్రత్యేక స్కూల్స్ ప్రారంభించడానికి యూనివర్శిటీ నిశ్చయించింది.

భౌతిక పరిసరశాస్త్రం, సముద్రశాస్త్రం మున్నగువాటిలో పాఠశాలను ప్రారంభించాలన్న ప్రతిపాదనను నిండికేట్ ఆమోదించింది. అంతేగాక 'సైన్సు-సమాజం' అన్న అంశంపై కోర్సును ప్రారంభించడానికి సంకల్పించింది.

యూనివర్శిటీ మొదటిసారిగా దేశంలోను, విదేశాలలోని విజిటింగ్ ప్రొఫెసర్లను స్వయంగా ఆహ్వానించడానికి నిశ్చయించింది.

విద్యుత్ సప్లయి

ఆంధ్ర యూనివర్శిటీకి విద్యుత్ సప్లయిని నెలకు 252 కిలోవాట్లనుంచి 450 కిలోవాట్లకు పెంచేందుకు రాష్ట్రవిద్యుత్ బోర్డు చైర్మన్ శ్రీ నార్ల రాఘవరావు అంగీకరించారు. ఫలితంగా యూనివర్శిటీ 7 వేల 60 వేల రూపాయలు అవరాధ దుసుంక్రింద చెల్లించవలసిన అవసరం పోయి, ఆదా అయింది.

శ్రీ వెంగళరావు వెల్లడి

(1 వ పేజీ తరువాయి)

చేస్తుందన్న ఆశ తనకు పుందని శ్రీ రావు చెప్పారు.

నాగార్జునసాగర్, ఇతర ఇరిగేషన్. విద్యుత్పథకాలకు త్వరలో కేంద్రం తదనపు నిధులు కేటాయిస్తుందన్న విశ్వాసం తనకుందని కూడా ఆయన తెలియజేశారు.

ఈ సంవత్సరం నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 12 కోట్ల రూపాయలు మాత్రం కేటాయించడం జరిగిందని. ఈ సంవత్సరం పదో 10 కోట్ల రూపాయలు కేటాయించకపోతే. పూర్తిచేయడం పని కొనసాగదని ఆయన పేర్కొంటున్నారు.

శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టుకు, గోదావరి బరాజ్‌కు దిగువ నీలేరుప్రాజెక్టులకు అదనపు నిధులు కేటాయించాలని రాష్ట్రప్రభుత్వం కోరిందని. త్వరలోనే కేంద్రం సహాయం లభిస్తుందన్న ఆశ తనకుందని ముఖ్యమంత్రి చెప్పారు.

పెర్ల ఫ్యాక్టరీ

మంగళగిరివద్ద నిర్మింపతలపెట్టిన పెర్ల ఫ్యాక్టరీ విషయం గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంచెబుతూ. 20 కోట్ల రూపాయల ఋణాన్ని పారిశ్రామిక అభివృద్ధి బ్యాంకి త్వరలో మంజూరుచేసేటట్టు చూడాలని కేంద్రాన్ని కోరినట్టు శ్రీ రావు తెలియజేశారు.

డన్‌లప్ కంపెనీకి ప్రభుత్వం ఇప్పటికే 30 లక్షల రూపాయలు చెల్లించిందని ఫ్యాక్టరీ నిర్మించదలచిన స్థలాన్ని భాగీ చేయించడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఆప్రాజెక్టు నిర్మాణానికి 30కోట్ల రూపాయలు వ్యయం అవుతుందని అంచనా వేశారు.

లెవీ ధాన్యం ధర సమస్య

లెవీ ధాన్యం ధర పెంచాలని చేసిన విజ్ఞప్తిని గురించి అడిగిన ప్రశ్నకు తన విజ్ఞప్తికి కేంద్రం అంగీకరించే స్థితిలో లేదని ఆయన చెప్పారు. లెవీ ధరనుఇంక ఏ మాత్రం హెచ్చించినా, అమ్మకం ధర ధాన్యం ధర పెంచడం న్యాయమని ఆయన వివరించారు.

పరిశ్రమల ఉత్పత్తి శక్తి పూర్తిగా వినియోగంకాని స్థితి

పరిస్థితులు అనుకూలంగా వున్నా వెయ్యి కోట్లు నష్టమవుతున్నట్టు కేంద్రమంత్రి శ్రీ పాయ్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22— పారిశ్రామిక ఉత్పత్తులు అత్యంత అనుకూలమైన సంవత్సరాలలో సైతం ఉత్పత్తి శక్తిని తక్కువగా ఉపయోగించుకొన్నందువల్ల దేశం వెయ్యి కోట్ల రూపాయలు నష్టపోతున్నదని కేంద్ర పరిశ్రమలమంత్రి శ్రీ టి.ఎ. పాయ్ నేడు పేర్కొన్నారు.

మెయింట్‌నెన్స్ మేనేజిమెంట్ జాతీయ స్థాయిలో ఇక్కడ మూడు రోజులపాటు జరిగే గోష్ఠిని ప్రారంభిస్తూ, మొదటి మూడు ప్రణాళికల కాలంలో, రెండవ ప్రణాళిక కాలంలో కొంతవరకు కూడా పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడులు అపారంగా కేటాయించడం జరిగిందని, విద్యుత్ కొరతకాని, ముడిసరుకు అంశలు కాని లేదా విడిదాగాలు దొరకక పోవడం అన్నసమస్యకాని లేదని. అయినప్పటికి ఉత్పత్తిశక్తి ఎన్నడు 50 శాతం దాటి పోలేదని శ్రీ పాయ్ అన్నారు.

ఆర్థిక వనరులు పరిమితంగా వుండి, వివిధ రంగాలలో పరిశ్రమలను విదేశాల సహాయంతో నెలకొల్పవలసిన ఇండియా వంటి దేశానికి ఈ పరిస్థితి దుర్భరమైందని, పెట్టిన పెట్టుబడులనుంచి సత్ఫలితాలను పొందకపోతే. అది విచారకరమేనని వ్యాఖ్యానించాడు.

ట్రక్కు ప్రమాదంలో ముగ్గురి దుర్మరణం

రాయ్‌పూర్, సెప్టెంబరు 22—మొన్న రాత్రి ఇక్కడ జరిగిన ట్రక్కు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. మరి ఇద్దరిని గాయాలతో ఆసుపత్రిలో చేర్చగా క్రమంగా కోలుకొంటున్నారు.

ట్రక్కును స్వాధీనం చేసికొన్నారు. డ్రయివర్ పరారీలో వున్నాడు.

జంటనగరాల వార్తలు

లైసెన్సులులేని 33 మంది వ్యాపారస్తులకు జరిమానా

హైదరాబాద్, సెప్టెంబర్ 22—లైసెన్సులు లేకుండా వ్యాపారం చేస్తున్నందుకు, ఫుడ్‌పాయిజన్ ఆక్రమించుకొన్నందుకు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన సంచార న్యాయస్థానం33మందిపై కేసులు పెట్టి 900 రూపాయల జరిమానా విధించింది.

సహకార పద్ధతిలో జూనియర్ కాలేజి

శిక్షణ పొందిన, అనుభవజ్ఞులైనకొంతమంది లెక్చరర్లు సహకార పద్ధతిలో నగరంలో జూనియర్ కాలేజిని ప్రారంభించారు.

రెండు సంవత్సరాలక్రితం ఒక ప్రయివేట్ కాలేజి మూసివేయబడగా అధ్యాపకులు ఈ కాలేజిని ప్రారంభించారు.

మంత్రి శ్రీ కేశవులు సూచన

విద్యావంతులైన యువకులు ప్రభుత్వోద్యోగాలకోసం ప్రాకులాడక స్వయం ఉపాధి పథకాలపట్ల ఉత్సాహం ప్రదర్శించాలని చేనేతశాఖ మంత్రి శ్రీ కె. వి. కేశవులు అన్నారు.

మలక్‌పేట కాలనీ యువజన సంఘం ప్రథమ వార్షికోత్సవాలకు ముఖ్య అతిథిగా వచ్చిన శ్రీ కేశవులు ఈ సూచన చేశారు.

మున్సిపల్ టీచర్ల జీతాలకు గ్రాంటు

ప్రభుత్వంచే విడుదల

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 21— రాష్ట్రంలోని 31 మున్సిపాల్టీలలో పనిచేసే వెకండరీ, ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు జీతాలక్రింద రాష్ట్రప్రభుత్వం 37 లక్షల 13 వేల 414 రూపాయలు విడుదల చేసింది.

1974-75 సంవత్సరానికి ఆంధ్రప్రాంతంలోగల 31 మునిసిపాల్టీలకు గ్రాంటు విడుదలకావడంవల్ల నిధులలేని ఫలితంగా ఇంతవరకు జీతాలురాని ఉపాధ్యాయులకు జీతాలు లభిస్తాయి.

నిధులను విడుదల చేస్తున్న ఉత్తర్వును ప్రభుత్వం గురువారంనాడు జారీ చేసింది.

ఈ యేడాది లక్ష్యానికి మించి ఆహారధాన్యాల ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 21— నిర్ణీత లక్ష్యమైన 11 కోట్ల 40 లక్షల టన్నులకంటేఎక్కువగా ఆహారధాన్యాలు ఈ ఏడాది దేశంలో ఉత్పత్తి కాగలవని అధికార ప్రకటన పేర్కొంటున్నది.

1975–76 లో వ్యవసాయ రంగంలో ఉత్పత్తి ఎనిమిది శాతం పెరగగలదని అంచనా వేస్తున్నారు.

మంచినీటి పథకాలు

(1 వ పేజీ తరువాయి)

ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా పథకాల కింద 89 కోట్ల రూపాయలు — పట్టణ ప్రాంతాలలో మంచినీటి సరఫరా పథకాల కింద 150 కోట్ల రూపాయలు ప్రపంచం బ్యాంకి నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఋణంగా కోరిందని చెప్పారు.

అయిదవ ప్రణాళిక ముగిసేలోగా ఈ పథకాల నన్నింటిని దశలవారీగా పూర్తి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

జంటనగరాలు, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలోని చంగలనాడు, శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానంలకు సంబంధించిన పథకాలు వీటిలో చేరివున్నాయి.

ప్రపంచం బ్యాంకి ప్రతినిధివర్గం నేటి సాయంత్రం ఇక్కడకు చేరుకున్నది. రెండు రోజులపాటు వారు నగరంలో ఉన్నతస్థాయి చర్చలు జరుపుతారు.

పెంచవలసి వస్తుందని కేంద్రం భావిస్తున్నట్టు శ్రీ రావు చెప్పారు.

మరొక ధాన్యం నేకరణ ధరను క్వింటాల్ 100 రూపాయలకు. సన్నరకం ధాన్యం ధరను 110 రూపాయలకు హెచ్చించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరినట్టు శ్రీ వెంగళరావు చెప్పారు. ప్రస్తుతం వడ్లసగా 76. 85 రూపాయల ధర వుంది.

వ్యవసాయం ఖర్చులు పెరిగినదృష్ట్యా ధాన్యం ధర పెంచడం న్యాయమని ఆయన వివరించారు.

ప్రతి గిరిజన సమితిలో ఉన్నత పాఠశాల స్థాపన

వచ్చే విద్యా సంవత్సరంనుంచి జరుగుతుందని బుట్టాయగూడెం సభలో మంత్రి భాట్టం వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

ఏలూరు, సెప్టెంబరు 21— వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని గిరిజన సమితుల ప్రధాన కేంద్రాలలో ఉన్నత పాఠశాలలు ఏర్పడతాయని రాష్ట్ర సాంఘిక, సంక్షేమశాఖమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడు బుట్టాయగూడెంలో ప్రకటించారు.

ముప్పైవేల రూపాయల వ్యయంతో నిర్మించిన హాస్టల్ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ పేపులుల సహాయంతో గిరిజన ప్రాంతాలకు సరిపడే విధంగా నూతన విద్యా విధానాన్ని రూపొందించాలని కూడా సూచించారు.

రానున్న ఆరు నెలలలో అమలుజరిగే అభివృద్ధి కార్యక్రమాల ప్రభావం గిరిజన ప్రాంతాలపై కన్పించాలని కూడా మంత్రి శ్రీ భాట్టం అన్నారు.

గిరిజనేతరులు మన్యప్రాంతాలను ఆక్రమించుకొనిన పక్షంలో భూములు తిరిగి వారికి అప్పగించడానికి ఆలస్యం కారాదని ఆయన అన్నారు.

అవసరమైతే ఇందుకు సంబంధించిన వ్యవహారాల నన్నింటిని సివిల్ కోర్టుల పర్యవేక్షణ నుంచి తొలగించడం జరుగుతుందని మంత్రి శ్రీ భాట్టం పేర్కొన్నారు.

గిరిజనులకు అధిక ఉచితంగా స్పేయర్లు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీఅల్లూరి బాపిసీడు ప్రసంగించారు.

పంచాయతీ సమితి ప్రెసిడెంట్ శ్రీ లక్ష్మణరావు మాట్లాడుతూ జీడిపూడి వద్ద జల్లేరువాగుపై రిజర్వాయర్‌ను నిర్మించాలని కోరారు.

బి.డి.ఓ. శ్రీ ఎ. మోహనరావు మాట్లాడుతూ గిరిజనుల అభివృద్ధికి సమితి గైకొన్న చర్యలను వివరించారు.

శ్రీయుతులు ఎస్. కె. పమూరి, ఎస్. వెంకటరావు, వి. రామమోహనరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీయుతులు శ్రీనివాసరావు, వి.సూర్యచంద్రరావు, వి. ఆర్. ఆదినారాయణ పాల్గొన్నారు.

ఏలూరులో జూనియర్ కాలేజికి ప్రారంభోత్సవం

రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎమ్. వి. కృష్ణారావు నేడిక్కడ శ్రీమతి పనదేవి భారతి డిమొసాఫికల్ కాలేజికి ప్రారంభోత్సవం చేశారు.

అంతర్జాతీయ మహిళా సంవత్సరం సందర్భంగా తణుకులో త్వరలో మహిళా కళాశాల ఏర్పడగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు.

సభకు జిల్లాకలెక్టర్ శ్రీ కుమారస్వామి రెడ్డి అధ్యక్షత వహిస్తూ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా బుక్ బ్యాంకి ఏర్పడినందుకు సంతోషం వ్యక్తంచేశారు.

సంక్షేమ నిధినుంచి జిల్లాకలెక్టర్ అయిదువేల రూపాయల విరాళం ప్రకటించారు. అంతేకాక ఈ కాలేజికి 25 వేల రూపాయల విరాళం ప్రకటించారు.

మహిళా కళాశాలకు 50 వేలు, కొత్తగా ప్రారంభించే పురుషుల కళాశాలకు 20 వేలు సంక్షేమ నిధినుంచి విరాళంగా ఇవ్వడానికి నిశ్చయమైనట్టు కలెక్టరు తెలియజేశారు.

మాజీ శాసనసభ్యుడు శ్రీ ఎస్. బ్రహ్మయ్య ప్రసంగించారు.

కాలేజి కార్యదర్శి శ్రీ సందూరి రామకృష్ణారావు సందేశాలు చదివారు. శ్రీ ఎస్. వి. ఎస్. సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

తొలుత శ్రీ శివగోపాల్‌లునాని సంస్థ పుట్టుపూర్వోత్తరాలను వివరించారు.

జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సోమంచి లింగయ్య 11 వేల రూపాయలను, వెయింట్ థెరిసా బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని 15 వేల రూపాయలకు ప్రధాన మంత్రి వరద బాధితుల సహాయ నిధికి విరాళంగా అందజేశారు.

ప్రధాని కార్యక్రమం పట్ల డి.ఎం.కె. ప్రభుత్వం వైఖరి

—కేంద్ర ఆర్థిక మంత్రి విమర్శ

మద్రాస్, సెప్టెంబరు 22— ప్రధాన మంత్రి కార్యక్రమాన్ని తమిళనాడు ప్రభుత్వం "హృదయపూర్వకంగా" ఆమోదించిందని కారణాన "అత్యయిక స్థితివల్ల కలిగే ఫలితాలు" ఈ రాష్ట్రంలో అనుభవంలోకి రాలేదని, ఇక్కడ జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం నిన్న ఆరోపించారు. అత్యయికస్థితివల్ల ద్రవిడ మున్నేట్ర కజగం ప్రభుత్వం వైఖరిలో మార్పు వచ్చిందని ఆయన అంగీకరించాడు.

అత్యయిక స్థితి కారణంగా దేశం అంతటా వచ్చిన మంచి ఫలితాలు పరిస్థితిని మార్చాయని. ద్రవిడ మున్నేట్ర కజగం ప్రభుత

కారైడెట్ ఫ్యాక్టరీ

అరువంకాడు (ది నీలగిరీస్)

షెడ్యూలు తెగల అభ్యర్థులకు రిజర్వుచేయబడిన ఒక సూపర్‌వైజర్ "ఎ" గ్రేడు (Tech. chem) కావలెను. జీతం: రు. 205-7-240-8-280 (మార్చు అవకాశము కలదు) మరియు కేంద్ర ప్రభుత్వము ఇచ్చు అలవెన్సులు అదనంగా. అర్హతలు: కెమికల్ ఇంజనీరింగ్/కెమికల్ టెక్నాలజీ/కెమిస్ట్రీ (మెయిన్)లో మొదటి లేక రెండవ శ్రేణి గతిలో ఉత్తీర్ణులైన గ్రాడ్యుయేట్లై వుండవలెను. వయస్సు: ఉద్యోగం ఇచ్చు తేదీకి 35 సం॥లలోపువారై ఉండవలెను. షెడ్యూలుకులాలు/తెగలవారికి 5సం॥లు సడలించబడును. రక్షణ దళాలలో 6 నెలలు తక్కువకాకుండా వరుసగా పని చేసిన మాజీ సైనికులకు వారు చేసిన సర్వీసు మరియు 3 సం॥లు అదనంగా మొత్తం వయస్సు సడలించబడును. దరఖాస్తులు ది. 10-10-75 నాటికి జనరల్ మేనేజర్, కార్‌డెట్ ఫ్యాక్టరీ, అరువంకాడు (ది నీలగిరీస్), పిన్-643202 వారికి చేరాలి.

davp 685(239)75

ఆంధ్రప్రదేశ్ అటవీ శాఖ

వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడము ఏమనగా చిత్తూరు పడమటి అటవీశాఖకు సంబంధించిన రిజర్వు, అన్ రిజర్వులలోకి చింతవండు, పీడి ఆకులు, తంగేడుచెక్క, చిల్లర వలసాయములు, నీలాపలము, పెదురు కూపులు వగైరా 1975-76 వ సంవత్సరమునకు చిత్తూరు తూర్పు అటవీ శాఖాధికారి కార్యాలయము నకు (చిత్తూరు) 1975 వ సంవత్సరము అక్టోబరు 16 వ తేదీన గురువారం ఉదయం 11-00 గంటలకు శ్రీ చిత్తూరు పడమటి జిల్లా ఫారెస్టుఆఫీసరువారి వలన లేదా వారి వలన నియమింపబడిన వారి వలన బహిరంగముగా వేలము వేయబడును. వివరములు తెలిసికొనగోరువారు శ్రీ చిత్తూరు జిల్లా పడమటి శాఖాధికారి వలన నేరుగా గాని, పోస్టు ద్వారా గాని తెలిసికొనవచ్చును.

కె. రామకృష్ణారెడ్డి,

తేదీ 6-9-1975. చిత్తూరు పడమటి అటవీశాఖాధికారి. చిత్తూరు.

1122/Advt/75/18-9-75.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు: రహదారులు మరియు భవనముల శాఖ

నవరణ నోటీసు

నంబరు 11422/D 2/72
తేదీ 10—9—75

టిట్ టెండరు నోటీసు నంబరు 9/75-76 తేదీ 22—7—75 నకుగాను నవరణ.

పైన ఉదహరించిన టెండరు నోటీసులో కనపరచిన పనులకు టెండర్లు తీసుకొనబడు గడువు తేదీ 16—9—75 నుండి 21-11-75 తేదీకి పొడిగింపబడినది.

1. ఒంగోలులో సబ్ కోర్టు మరియు మునిసిఫ్ కోర్టు భవనములు కట్టుట.

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు తేదీ 5-11-75 సాయంత్రము 5-00 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసికొనబడును. సదరు టెండరు షెడ్యూలులు తేదీ 11-11-75 నుండి 15-11-75వరకు ఆఫీసు పనిచేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

షరా :— ఇతర నిబంధనలలో ఎలాంటి మార్పులు లేవు.

జి. ఆల్ బర్ట్,

సూపరింటెండింగు ఇంజనీరు ప్రజాపనులు, రహదారులు మరియు భవనముల శాఖ, నెల్లూరు సర్కిలు, నెల్లూరు.

1119/Advt/75/18-9-75.

వర్గీకృత ప్రకటన

• నటులు కావలెను

అంతా క్రొత్త నటీ నటులతో నిర్మించుచున్న ఒక తెలుగు సాంఘిక చిత్రంలో నటించుటకు క్రొత్త నటీ నటులు కావలెను. ఉత్సాహం గల యువతీ యువకులు తమ అర్హతలు తెలుపుతూ ఒక పోటో పంపవలెను. ఆఖరు తేదీ. 30-9-75 వివరములకు: డాక్సు నెం: 1015.

C/o ఆంధ్రజ్యోతి. విజయవాడ-10.

నిరుద్యోగుల ఉపాధికి బృహత్తర పథకం

కేంద్రానికి బొంబాయి ఇంజనీర్ల సంస్థ సమర్పణ

బొంబాయి, సెప్టెంబరు 22— దేశంలోని లక్షలాది నిరుపేదలు, భూమిలేని నిరుద్యోగులను సక్రమంగా ఉపయోగించుకొనే బ్రహ్మాండమైన ప్రాజెక్టును బొంబాయికి చెందిన కన్సల్టింగ్ ఇంజనీర్ల సంస్థ కేంద్రప్రభుత్వానికి సమర్పించింది.

ఈ ప్రాజెక్టును రచనక అమలుజరిపితే తరువాత వచ్చే వరదలను, అనావృష్టిని తొలగించవచ్చు. విద్యుత్ ఉత్పత్తి అనేక రెట్లు పెరుగుతుంది. 1990 నాటికి దేశంలో వ్యవసాయ ఉత్పత్తి రెట్టింపుకాని, మూడు రెట్లు కాని అవుతుంది. ఆహారధాన్యాలు దిగుమతిచేసుకునే దశనుంచి ప్రపంచ ధాన్యాగారంగా దేశం మారుతుందని ఆ సంస్థ తెలియచేసింది.

ఈ ప్రాజెక్టుకు రు. 914,000 కోట్లు వ్యయం అవుతుందని మెసర్స్ దిన్షా టి. దస్తూర్ సంస్థ తెలియజేసింది. ఆ ప్రాజెక్టును 10 నుంచి 15 సంవత్సరాలలో అమలుజరపవచ్చు.

వెయ్యి అంతకంటె ఎక్కువ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టడం దేశానికి పెద్ద కష్టమేమీ కాదని కన్సల్టింగ్ ఇంజనీరు రాష్ట్రపతి డి. జె. దస్తూర్ పి.టి.ఐ విలేకరికి తెలియజేశారు. అయిదవ పంచవర్ష ప్రణాళిక వారికి పెట్టబడి. వరదల వల్ల వస్తున్న నష్టాన్ని దృష్టిలో పెట్టుకుంటే ఇది పెద్ద కష్టం కాదన్నారు.

బ్యాంకులనుంచి, ఇతర సంస్థలనుంచి ఋణాలు తీసికోవడం, అందువల్ల ప్రయోజనం పొందేవారు పెట్టే పెట్టుబడి ఆర్థిక వనరులుగా వుంటాయని ఆయన చెప్పారు.

దేశంలో వ్యాపించివున్న నదులను కలుపుతూ రెండు పెద్దకాలువల నిర్మాణానికి సంబంధించింది ఈ ప్రాజెక్టు.

మొదటికాలువ 2100 మైళ్ళ పొడవు వుంటుంది. హిమాలయ పర్వతాల దక్షిణ వాలు పొడవున కాలువ నిర్మిస్తారు. రెండవ కాలువ పొడవు 5800 మైళ్ళు. దానికి "పూలదండి" అని పేరు పెట్టారు. వింధ్య పర్వతాలు, సెంట్రల్, దక్షిణ భారతం మైదానాల మధ్య వున్న కనుమల పొడవునా ఈ కాలువ నిర్మిస్తారు. సెంట్రల్, దక్షిణ మైదానంలోని పెద్ద నదులను, ఉప నదులను పలుచోట్ల ఈ కాలువకు కలుపుతారు.

పరిపాలనా సౌకర్యానికి కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22—పరిపాలనా యంత్రాంగాన్ని చురుకుగా పనిచేయించడానికి నియమ, నిబంధనలను సమీక్షించి, చట్టబద్ధం చేసేందుకు కేంద్ర ప్రభుత్వానికి చెందిన అన్ని మంత్రిత్వ శాఖలకు సమగ్రమైన కాల నిర్ణయంతో కూడిన కార్యక్రమాన్ని నిర్ణయించినట్టు నిన్న విడుదలచేసిన అధికార పత్రంలో తెలియజేశారు.

దానిప్రకారం మౌలిక నిబంధనల సవరణ—ప్రత్యేకించి ప్రజలకు సంతృప్తి కలిగించడానికి సంబంధించి, సర్వీసులలో సైతికశక్తి పెంపుకు—అత్యవసరంగా చేపట్టాలి.

పరిపాలనా సామర్థ్యాన్ని పెడుగుపరచడానికి, కార్యాలయాలలోను, బయట పని విధానాన్ని పరిశీలించడానికి సమీక్షప్రారంభించారు.

మౌలిక నిబంధనలను సమీక్షచేయటంలోపాటు, మిగిలిన నిబంధనలను చట్టబద్ధంచేసి తాజాగా చేయాలని కూడా మంత్రిత్వశాఖలను కోరారు. దీర్ఘకాలంగా అమలులో వుండి పలుసార్లు సవరణ పొందిన నిబంధనలను ప్రాధాన్యత ప్రాతిపదికపై సమీక్షించవలసిందని కూడా వారిని కోరారు.

పాడిపంటలు

(2 వ పేజీ తరువాయి)

పదార్థం నిలువ వుంటుంది. నత్రజని కూడా మొక్కలకు ఎక్కువగా లభ్యం కాగలదు. వేడి ప్రదేశాలలో భూమిలో చేమ తక్కువగా వుండడంచేతను, ఉష్ణోగ్రత హెచ్చుగా వుండడంచేతను భూమిలోని సేంద్రియ పదార్థాలు త్వరితంగా క్షీణిస్తాయి. భూసారం తగ్గుతుంది.

పంట మార్పిడి పద్ధతులు, సేద్య విధానాలు, సేంద్రియపు పెదువులు, రసాయనిక పెదువుల వాడకం, వాటి మోతాదులను అనుసరించి భూమిలోని మొక్కలకు అందువాటు కాగల నత్రజని పరిమితి మేకాక, భూమిలోని మొత్తం సేంద్రియపు నత్రజని పరిస్థితిలో కూడా మార్పు కలుగుతుంది. కొంతకాలానికి భూమిలో నత్రజని కొత్త పరిమితికి మార్పు చెందుతుంది.

స్వభావసిద్ధమైన నత్రజని పదార్థాలు మొక్కల నుంచి, జంతువుల నుంచి, లభ్యమవుతాయి. ఈ పదార్థాలు ఎక్కువభాగం నేలలో కరుగవు. ఇవి నేలలో కుళ్ళిపోయి కలిసిపోతాయి. వాటి నుంచి నత్రజని నెమ్మదిగా లభ్యమౌతుంది.

ఎరువుల తయారీలో ఉపయోగించే కృత్రిమ నత్రజని పదార్థాలు ఎక్కువ భాగం అమోనియా నుంచి తయారు చేయబడినవే. అమోనియా బొగ్గుపులుసు వాయువుల ప్రతిక్రియ వల్లనే స్వాభావిక సంయోగిక నత్రజని అయిన "యూరియా" తయారవుతుంది.

నత్రజని ఉపయోగాలు

1. మొక్కలకు ముదురు ఆకుపచ్చ రంగు నిస్తుంది.
2. మొక్కలు త్వరగా పెరిగేటట్టు చేస్తుంది.
3. గింజలలోను, మేతపైర్లలోను మాంసకృత్తులను ఎక్కువ చేస్తుంది.
4. ఆకుపైర్ల నాణ్యతను పెంపొందిస్తుంది.
5. తక్కువ నత్రజనిగల సేంద్రియ పదార్థాలను కుళ్ళబెట్టడానికి అవసరమయ్యే సూక్ష్మజీవులను పోషిస్తుంది.
6. పైర్లను ఆలస్యంగా పక్వానికి తెస్తుంది.
7. భాస్వరం, పొటాషియం, సున్నాలను, మొక్కలు ఎక్కువగా గ్రహించేటట్లు చేస్తుంది.

నత్రజని లోపించేటప్పుడు :—

i) పైరు వందే ఆకుపచ్చ (పచ్చ పచ్చ — ఆకుపచ్చ కలసిన) రంగులో వుంటుంది.

ii) పెరుగుదల మితంగావుంటుంది.

న్యూఢిల్లీలో చెకోస్లొవాకియా చలన చిత్రోత్సవానికి కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ వి. సి. శుక్లా ప్రారంభోత్సవం చేసినప్పటి ఫొటో

నాన్ జర్నలిస్టుల వేజ్‌బోర్డు ద్వితీయ సమావేశం

నవంబరు 12వ తేదీన బొంబాయిలో ఏర్పాటు

బొంబాయి, సెప్టెంబరు 22— వార్తా పత్రికలలో పనిచేసే నాన్ జర్నలిస్టుల వేతన నిర్ణాయక సంఘం ప్రథమ సమావేశం మొన్న ఇక్కడ జరిగింది.

తాత్కాలిక సహాయం చేయాలన్న కోర్కెపై ప్రాథమిక చర్చ జరిపారు. వచ్చే సమావేశం — నవంబరు 12 వ తేదీన—బొంబాయిలో జరుగుతుంది.

ఈ వేతన నిర్ణయ సంఘాన్ని గత జూన్ నెలలో శ్రీ డి.సి. ఎలేకర్ అధ్యక్షతన ఏర్పాటుచేశారు.

ఈ సమావేశంలో ఇతర సభ్యులు శ్రీ సంతోష్‌నాథ్, శ్రీ కె. ఎస్. దేశ్‌పాండే, శ్రీ ఎస్. వై. కొల్హాట్కర్, శ్రీ కె.ఎల్. కపూర్, శ్రీ డి.సి. భగవతి, శ్రీ ఆర్. వి. దత్తు పాల్గొన్నారు.

లఘుపరిశ్రమల తోడ్పాటుకు కేంద్ర మార్కెటింగ్ సంస్థ

త్వరలో ఏర్పాటుచేయనున్నట్టు మంత్రి శ్రీ ఎ.పి. శర్మ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22—లఘుపరిశ్రమలు ఉత్పత్తిచేసే సరకుల అమ్మకంలో తోడ్పడేందుకు కేంద్ర ప్రభుత్వం వచ్చే నాలుగు, ఆరు వారాలలో కేంద్ర మార్కెటింగ్ సంస్థను ఏర్పాటుచేయనున్నది.

ఈ విషయాన్ని మొన్న ఇక్కడ కేంద్ర పరిశ్రమలు, సివిల్ సప్లయి శాఖ సేట్ మంత్రి శ్రీ ఎ. పి. శర్మ పత్రికాగోష్ఠిలో చెప్పారు. వివరాలు తయారుచేస్తున్నట్టు ఆయన చెప్పారు.

నీటి వనరులపై యాజమాన్యం

కేంద్రం స్వీకరించాలని మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ సూచన

జైపూర్, సెప్టెంబర్ 22— జాతీయ విధానాన్ని రూపొందించడానికి దేశంలోని నీటి వనరుల యాజమాన్యాన్ని కేంద్రం స్వాధీనంచేసుకోవాలని టూరిజం శాఖ మంత్రి శ్రీ రాజ్‌బహదూర్ మొన్నఇక్కడ చెప్పారు.

దేశంలోని కొన్ని ప్రాంతాలు వరదల వల్ల తీవ్రనష్టాలకు గురౌతూ వుండగా, ఇతర ప్రాంతాలు తీవ్ర అనావృష్టికి గురౌతున్నాయని ఆయన అన్నారు. దేశం మొత్తంలోని నీటి వనరుల యాజమాన్యం పంపిణీట సమన్వయపరచడానికి ఒక వ్యూహాన్ని రూపొందించవలసి వుందని శ్రీ బహదూర్ అన్నాడు.

"జాతీయ ఆర్థిక విధానంలో సమర్థమైన యాజమాన్యం పాత్ర" అన్న అంశంపై రాజస్థాన్ విశ్వవిద్యాలయానికి చెందిన పోదార్ సంస్థ ఏర్పాటుచేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన ఈవిషయం చెప్పారు.

ఇజ్రాయెల్‌కు కీలక రాకెట్లు : పోర్టు వివరణ

లాస్ ఏంజిల్స్, సెప్టెంబరు 22— ఇజ్రాయెల్‌కు అణ్వాయుధాలు వున్నదీ, లేనిదీ తనకు తెలియదని. కీలక రాకెట్లు కొనుగోలు చేస్తామని పెల్ ఆఫీస్ కోరినట్టయితే అమెరికా తప్పనిసరిగా పరిశీలిస్తుందని ప్రెసిడెంట్ పోర్టు మొన్న టెలివిజన్ ఇంటర్వ్యూలో చెప్పారు.

గంగానదీలోయ ప్రాంతంలో వరద నివారణకు చర్యలు

కేంద్రానికి బీహార్ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

రన్‌బాద్, సెప్టెంబరు 22—అస్సామ్‌లో బ్రహ్మపుత్రానది విషయంలో చేసినమాదిరిగానే మొత్తం గంగానది లోయ ప్రాంతాన్ని ఆదుపుచేయాలని బీహార్ ముఖ్యమంత్రి డాక్టర్ జగన్నాథమిశ్రా నిన్న ఇక్కడ చెప్పారు.

గంగానది లోయ ప్రాంతంలో వరద నివారణ చర్యలు మొత్తం చేపట్టాలని. అది రాష్ట్ర ప్రభుత్వానికి మించిన పని అని శ్రీ మిశ్రా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

రన్‌బాద్ జిల్లా వరద నివారణ కమిటీ ఏర్పాటుచేసిన సభలో ప్రసంగిస్తూ, డాక్టర్ మిశ్రా ఈ విషయం చెప్పారు.

పట్నం రెండురోజులపాటు వరద ముంపుకు గురైనప్పుడు ధైర్య సాహసాలతో పున్నందుకు పాట్నా పౌరులను ఆయన అభినందించారు.

పాత రికార్డులను అధిగమించిన వరదలు

ఈ సంవత్సరం వచ్చిన వరదలు పాత రికార్డులను అధిగమించాయని, రాష్ట్ర పురోగతిని ఆడ్డుకున్నాయని డాక్టర్ మిశ్రా మొన్న దెగుసరాయిలో జరిగిన సభలో మాట్లాడుతూ అన్నారు.

ఆ వరదలవల్ల వివిధ రంగాలలో సాధించిన ప్రగతి పమ్ము అయిపోయిందని. లోగడ మాదిరిగానే ఆ రాష్ట్రం వెనుకబడిన ప్రాంతంగానే వుండిపోయిందని ఆయన అన్నారు.

ప్రతి సంవత్సరం వచ్చే వరదల నుంచి బీహార్‌ను రక్షించడానికి శాశ్వత పరిష్కారంకోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనిముఖ్యమంత్రిచెప్పారు. వరద బాధితుల సహాయార్థం ఆ జిల్లాకు ఐది లక్షం రూపాయలు మంజూరు చేసినట్టు ఆయన ప్రకటించారు.

600 కోట్ల ఆస్తి నష్టం

ఈ సంవత్సరం వచ్చిన వరదవల్ల సుమారు 600 కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తి నష్టమైనట్టు ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రాన్ని వరదల ముంపుస్థాయికి తీసుకురావడానికి కనీసం 90 కోట్ల రూపాయలు అవసరమని ఆయన అన్నారు. గత సంవత్సరం వరదలవల్ల 380 కోట్ల రూపాయల విలువ గల ఆస్తి నష్టమైనట్టు డాక్టర్ మిశ్రా తెలియజేశారు.

రాష్ట్రానికి వరద నివారణకు చేసే సహాయం విషయంలో తన విధానాన్ని కేంద్రం దృష్టికోవాలని, ఋణ రూపేణా కాకుండా, గ్రాంటుల రూపంలో సహాయం చేయాలని ఆయన వాదించారు. కేంద్రం పెద్దఎత్తున సహాయం చేయకపోతే రాష్ట్ర పురోగతి స్థంభించిపోతుందన్నారు.

బోటు ప్రమాదంలో 18 మంది మాత్రమే మృతి

లక్నో, సెప్టెంబర్ 22— సెప్టెంబరు 18వ తేదీన గోరఖ్‌పూర్ జిల్లాలోని రవతీ నదిలో జరిగిన బోటు ప్రమాదంలో చనిపోయినది 18 మంది మాత్రమేనని ప్రాథమిక అధికార నివేదికలలో పేర్కొన్నారు.

ప్రధాని నిధికి 25 లక్షల రూపాయలు

ఇండోర్, సెప్టెంబరు 22— ప్రధాన మంత్రి వరదనివారణ నిధికి మధ్యప్రదేశ్ 25 లక్షం రూపాయల మేరకు యివ్వనున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ వి. సి. శుక్లా నిన్న ఇక్కడ చెప్పారు.

జాతీయ పరిశ్రమ ద్వైపాక్షిక జాతీయ సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22—జాతీయ పరిశ్రమకు సంబంధించి 14 మంది సభ్యులుగల ద్వైపక్ష జాతీయపారిశ్రామికసంఘాన్ని కార్మిక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేసింది. పారిశ్రామిక సంబంధాలకు సంబంధించిన సమస్యలను ఆ సంఘం పరిశీలిస్తుందని నిన్న విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియజేశారు.

అధికోత్పత్తికి, నాణ్యత నిలబెట్టడం, ఆ పరిశ్రమ ఉత్పాదకశక్తి పూర్తిగా ఉపయోగించేటట్టుకూడా ఆ సంఘం చూస్తుంది.

సమ్మెలు, పని నెమ్మదిగా చేయడం, నిబంధనల మేరకు పని, ఘెరావ్, లాకౌట్, కక్షసాధింపు చర్యలవంటివాటి నివారణకు అవసరమైన చర్యలను ఆ సంఘం తీసుకుంటుంది.

ఆ సంఘ ప్రథమ సమావేశం సెప్టెంబరు 29వ తేదీన జరుగుతుందని భావిస్తున్నారు. ఇతర విషయాలతోపాటు కార్మికులకు సంబంధించిన సమస్యలను కూడా ఆ సంఘం పరిశీలిస్తుంది.

ఆ సంఘంలో కార్మికుల ప్రతినిధులు: శ్రీయుతులు జి. రామానుజం, వి.వి. ద్రావిడ్, వి.ఆర్. హోషింగ్, విష్ణు బెనర్జీ (ఐ.ఎన్.టి.యు.సి), జి.పి. చిట్నీస్, హోమీఎఫ్. దాజీ (ఎ. ఐ. టి. యు.సి). ఎస్.సి.సి. ఆంథోనీ ఏన్నే (హెచ్.ఎం.ఎస్).

యజమానుల ప్రతినిధులు : శ్రీయుతులు రాజేష్ మవత్‌లాల్, రోహిత్ మెహతా, కె. వెంకటేశలు, కైలాస్ అగర్వాల్, ఎస్, ఎం. హచా, ఎం. ఎల్. గుప్తా, డాక్టర్ రాజారామ్ జె పూరియా.

అత్యయిక పరిస్థితి ప్రకటించిన తరువాత జులై నెలలో ఇక్కడ జరిగిన త్రైపాక్షిక సమావేశంలో జాతీయ స్థాయి సంఘాన్ని ఏర్పాటుచేయాలని నిర్ణయించారు.

విద్యుచ్ఛక్తి రేట్ల హెచ్చింపు నిర్ణయం

వ్యవసాయదారుల ఫోరమ్ అధ్యక్షుని విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22— అక్టోబరు 20 వ తేదీ నుంచి విద్యుత్ రేట్లను హెచ్చిస్తూ విద్యుచ్ఛక్తిబోర్డు చేసిన ప్రకటన పిడుగుపాటులా వుందని రాష్ట్ర వ్యవసాయదారుల ఫోరమ్ అధ్యక్షుడు శ్రీ కె. ప్రభాకరరెడ్డి మొన్నఒక ప్రకటన చేశారు.

నాల్గు సంవత్సరాల అనంతరం ఈ ఏడాది భారీ వర్షాలు పడిన కారణంగా విద్యుదుత్పత్తి పెంచడానికి తగినన్ని జలాలు జలాశయాలలో వున్నాయని ఆయన పేర్కొన్నారు.

అంతర్జాతీయ సంగీత వారోత్సవం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22— ఈనెల 29 నుంచి అక్టోబరు అయిదవ తేదీ వరకు అంతర్జాతీయ సంగీత వారోత్సవంగా పరిగణింపబడుతుంది.

అక్టోబరు ఒకటవ తేదీని అంతర్జాతీయ సంగీత దినోత్సవంగా పాటించాలని సెప్టెంబరు 29 నుంచి అక్టోబరు అయిదవ తేదీవరకు అంతర్జాతీయ ప్రథమ సంగీత వారోత్సవంగా పాటించాలని సమితి వైజ్ఞానిక సంస్థ ప్రతిపాదించింది.

అత్యయిక స్థితి విధింపుకు ప్రతిపక్షాలదే బాధ్యత

కేంద్రమంత్రి శ్రీ కరణ్‌సింగ్ వివరణ

ఉధమ్‌పూర్, సెప్టెంబరు 22— కేంద్ర ప్రభుత్వం అత్యవసర ఎమర్జెన్సీ విధించక తప్పని స్థితిని ప్రతిపక్షాలు కల్పించాయని కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ మంత్రి డాక్టరు కరణ్‌సింగ్ నిన్న చెప్పారు.

జమ్మూకు 72 కిలో మీటర్ల దూరంలో వున్న ఉధమ్‌పూర్‌లో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, అత్యయిక పరిస్థితి ప్రకటనవలన ఆర్థిక రంగంలో సత్ఫలితాలు చేకూరాయని. జాతీయ వ్యవలేక శిక్షణ కార్యక్రమాలను సమర్థంగా అరికట్టగలిగామని ఆయన అన్నారు.

20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని గట్టిగా అమలు జరపాలని ఆయన కార్యకర్తలను విజ్ఞప్తి చేశారు.

తమిళనాడు పరిశ్రమల మంత్రి శ్రీ సాదిక్ పాషా తమ రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సరఫరా పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని ప్రకటించినట్టు మద్రాసు వార్త.

సమాజావసరాలకు అనుగుణంగా పరిశోధనలు

డాక్టరు నాయుడమ్మ ఉద్బోధ

బెంగుళూరు, సెప్టెంబరు 22-సమాజం అవసరాలకు సంబంధించినవిగా దేశంలో జరిగే పరిశోధనలన్ని వుండడం అవసరమని బెంగుళూరు విశ్వవిద్యాలయం ప్రచురించిన "విజ్ఞాన భారతి, విద్యా భారతి" అర్థ సంవత్సరం పత్రిక తొలి సంచికను విడుదలచేస్తూ, భారతశాస్త్ర పెజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనల మండలి డైరెక్టరు జనరల్ డాక్టరు వై. నాయుడమ్మ నిన్న ఇక్కడ అన్నారు.

ఈ ధ్యేయాన్ని దృష్టిలోపెట్టుకుని పరిశోధనలు చేసే బదులు అధునికత, పశ్చిమ దేశాల పద్ధతులకు దీటుగా వుండాలనే ఆకాంక్షతో మనం "ఫాషన్" పరిశోధనలను గురించి అధిక శ్రద్ధవహిస్తున్నామని ఆయన అన్నారు.

ఇది పరిశోధనల కృషికి సంబంధించిన అర్థ సంవత్సర పత్రిక.

భారత శాస్త్ర వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనల మండలి (సి.ఎస్.ఐ.ఆర్.) ప్రవేశపెట్టిన అధ్యాయములు, బహుమతులు అన్ని రంగాలలో సాంఘిక-ప్రయోజనం కలిగించే పరిశోధనలను ప్రోత్సహించేటట్టు వుండడం అవసరమని డాక్టరు నాయుడమ్మ సూచించారు.

కేంద్ర ప్రభుత్వ మాజీ మంత్రి డాక్టరు వి. కె. ఆర్. వి. రావు సభకు అధ్యక్షత వహించి. సముచితమయిన వాతావరణాన్ని ఏర్పిస్థితులను సృష్టిస్తేనేతప్ప పరిశోధనలు వర్ధిల్లజాలవని అన్నారు.

వైస్-ఛాన్సలర్ డాక్టరు హెచ్. నరసింహయ్య ప్రసంగిస్తూ. విజ్ఞానభారతిలో 24 పరిశోధనల ఫలితాలు. "విద్యాభారతి" 16 పరిశోధనలు కలవన్నారు.

25 తేదీన కొత్త టెలికమ్యూనికేషన్స్ ఉపగ్రహం ప్రయోగం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22— వరుసగా కొత్తగా ప్రయోగించే ఆరు కమ్యూనికేషన్స్ ఉపగ్రహాలలో మొదటి ఉపగ్రహాన్ని వచ్చే 25 వ తేదీన వానవరాల్ అగ్రం నుంచి ప్రయోగిస్తారు. దానిపేరు ఇంటెల్‌సాట్ iv-ఎ.

అట్లాంటిక్ ప్రాంతానికి ఈ కమ్యూనికేషన్స్ ఉపగ్రహం ఉపయోగపడుతుంది.

సుమారు 6250 టెలిఫోన్ సర్క్యూట్లు, రెండు టెలివిజన్ ఛానల్స్ ఈ కొత్త ఉపగ్రహం కల్పిస్తుంది.

పోర్చుగీసు టిమోర్‌పై ఇండోనీసియా మెరైన్ దళాలు

జగర్తా, సెప్టెంబరు 22 — వామపక్ష ఫ్రెటిలిన్ దళాల చేతిలో ప్రస్తుతంవున్న కోస్తాపట్నంలోని కాండిశీకులను రక్షించడానికి పోర్చుగీస్ టిమోర్‌లోకి ఇండోనీసియన్ మెరైన్‌దళాలు కొద్దిగా దిగాయని సైనికవర్గాలు మొన్న ఇక్కడ చెప్పారు.

రాజధాని దిలీకి పడమరగా సుమారు 50 కిలోమీటర్ల దూరంలోవున్న మేలార్ వద్ద గత ఆదివారంనాడు మెరైన్‌దళాలు దిగినట్టు ఇండోనీసియా సైనిక వర్గం ప్రకటించిన వార్తను ఆ వర్గాలు ధృవీకరించాయి.

కోర్టు ఫీజుల తగ్గింపుకు రాష్ట్రాల వైముఖ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22— కోర్టు ఫీజులను నామమాత్రంస్థాయికి తగ్గించాలని. మొత్తం దేశమంతటా ఫీజులు ఒకే విధంగా వుండాలని లా కమిషన్ చేసిన సిఫారసులపట్ల పెక్కురాష్ట్రాలు వైముఖ్యం వ్యక్తంచేశాయి.

కోర్టు ఫీజులు అన్నవి రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన వ్యవహారం, అందువల్ల, మొత్తం దేశంలో కోర్టు ఫీజులు ఒకేవిధంగా వుండాలన్న ప్రాతిపదికపై ఫీజుల స్థూలమైన స్వభావాలను హేతుబద్ధంచేసే దృష్టితో కేంద్రం రాష్ట్రాల అభిప్రాయాలను తెలియజేయవలసిందిగా కోరింది.

కేంద్రం ఆదేశం మేరకు కొన్ని రాష్ట్రాలుమాత్రమే సమాధానాలు వ్రాశాయి. కోర్టు ఫీజులను తగ్గించడానికిగాని, పూర్తిగా రద్దు చేయడానికిగాని సుముఖంగా లేనట్టు ఆ సమాధానాలవల్ల స్పష్టమైంది. అయితే, ఫీజులు నామమాత్రంగా వుండతగునని మాత్రం రాష్ట్రాలు అంగీకరించాయి.

కోర్టు ఫీజులు అన్నది రాజ్యాంగం రీత్యా రాష్ట్రాలకు సంబంధించిన సమస్య కనుక, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చుందులను తెలియజేసిన దృష్ట్యా ఈ స్థితిలో ఈ సమస్యను కేంద్రంచర్చించతలపడలేదు.

కేరళలో లక్ష మంది వ్యవసాయ కార్మికులకు భూమి పంపిణీ

రాష్ట్రప్రభుత్వం సంకల్పంపై హోం మంత్రి ప్రకటన

త్రిచూర్, సెప్టెంబర్ 22—కేరళ రాష్ట్రంలోని మొత్తం రెండు లక్షల మంది వ్యవసాయ కార్మికులలో సగం మందికి ఒక్కొక్కరికి నాల్గు సెంట్ల చొప్పున భూమి కేటాయించడానికి ప్రభుత్వం సంకల్పించినట్టు హోం మంత్రి శ్రీ కె. కరుణాకరన్ నిన్న ఇక్కడ తెలియచేశారు.

ప్రధాని ఇరవై అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అనుసరించి ఈ చర్య తీసికొంటున్నట్టు ఆయన వివరించారు.

వ్యవసాయరంగంలో పోలెండ్ ప్రగతి

వార్సా, సెప్టెంబరు 22—నాటోఅక్రమణనుంచి విముక్తి పొందిన తరువాత భూసంస్కరణలు అమలుజరగడం ద్వారా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అనుసరించడంవల్ల యుద్ధంలో పూర్తిగా దెబ్బతిన్న పోలెండ్ నేడు ప్రపంచంలో ప్రధాన ఆహార ఉత్పత్తి దేశాలలో ఒకటిగా తయారైంది.

బంగాళాదుంపలు ఉత్పత్తిలో ద్వితీయ స్థానం, పాల ఉత్పత్తిలో ఏనిమిదవ స్థానం, ఆహారధాన్యాలు, మాంసం ఉత్పత్తిలో పదకొండవ స్థానంలో పోలెండ్ నేడు వుంది. 1971-74 సంవత్సరాల మధ్య నాలుగు సంవత్సరాలలోను వ్యవసాయ ఉత్పత్తులు 25 శాతం, వ్యవసాయ ఉత్పత్తులు, ఆహారవస్తువుల ఎగుమతిలో 60 శాతం పెరిగింది.

ప్రధానిలో ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు నాయకుని చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 22—ఉత్తర ప్రదేశ్ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్.కె. ద్వివేది నిన్నఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకొని, తమ రాష్ట్ర రాజకీయ పరిస్థితి గురించి ఆమెకు వివరించినట్టు తెలుస్తున్నది.

పార్టీ నిర్మాణ సమస్యల గురించి. కొత్త ఆర్థిక కార్యక్రమం సక్రమంగా అమలు జరిగేటట్టు చూడడానికి ప్రధాని ప్రాయాన్ని సమీకరించే నిమిత్తం ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ తీసికొన్న చర్యల గురించి కూడా ఆయన ప్రధానికి తెలియజేశారు.

కరాటక లాటరీ ఫలితం

బెంగుళూరు, సెప్టెంబరు 22— కర్ణాటక ప్రభుత్వం ల

నాగార్జునసాగర్‌లో మత్స్య పరిశ్రమ అభివృద్ధిఅవకాశాలు

కేంద్రమంత్రి శ్రీ చంద్రజిత్‌యాదవ్ సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి, సెప్టెంబరు 22— కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ అగ్నిగుండాల వెడుతూ గత రాత్రి ఇక్కడకు వచ్చారు. ఆయనతో పాటు రాష్ట్ర ఎక్సయిజ్ శాఖ మంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి కూడా ఇక్కడకు వచ్చారు.

శ్రీ యాదవ్ జిల్లా పరిషత్తు చైర్మన్‌తోను, స్థానిక అధికారులతోను ఇష్టాగోష్ఠి చర్చలు జరిపారు.

నాగార్జునసాగర్‌వంటి పెద్ద రిజర్వాయర్‌లో చేపల ద్వారా ఆదాయం పొందవచ్చునని జిల్లా కలెక్టర్ శ్రీ విలియమ్స్‌కు కేంద్ర మంత్రి శ్రీ యాదవ్ సూచించారు.

జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రాజ రత్నంతో కాంగ్రెసువాదులు 20సూత్రాల ఆర్థిక పథకం అమలుజరుపుతున్న తీరు గురించి చర్చించారు. 20 సూత్రాల పథకాన్ని జిల్లాలో పద్ధతు లభించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తపరచారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ రంగారెడ్డితో శ్రీ చంద్రజిత్ యాదవ్ జిల్లా పరిషత్తుల అధికారాల గురించి తెలుసుకున్నారు. మహారాష్ట్రలో జిల్లా పరిషత్తులకు హెచ్చు అధికారాలు కలవని కూడా శ్రీ యాదవ్ చెప్పారు.

టూరిస్టు కేంద్రంగా నాగార్జునసాగరుకు గల ప్రాముఖ్యాన్ని గురించి టూరిజం డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కమల ప్రసాద్ యాదవ్‌కు వివరించారు.

నాగార్జునసాగరమునుంచి శ్రీశైలం వరకు బోటు సర్వీసు ప్రారంభించే ప్రతిపాదన కలదని ఆయన అన్నారు. లీనగర్‌లోఎలా "హౌస్‌బోట్లు", ఎవర్ బోట్లు కొనుగోలుచేసే యోచన కలదనికూడా ఆయన వివరించారు.

జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకం అధ్యక్షుడు శ్రీ ఎన్. శంకయ్య విజ్ఞప్తిని పురస్కరించుకొని కేంద్ర మంత్రి శ్రీ చంద్రజిత్ యాదవ్ చాలా చేపు ప్రాజెక్టులో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను పరిశీలించడంలో గడిపారు. ఈ పథకాన్ని పరిశీలించవలసిందిగా రాష్ట్ర మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డికి మంత్రి సిఫారసు చేశారు.

శ్రీ యాదవ్‌ను ఇక్కడ కలుసుకొన్న వారిలో శ్రీయుతులు కె. రామకృష్ణారెడ్డి (ఎం.పి.), ఎన్. రాములు, కృష్ణారెడ్డి (శాసనసభ్యులు). సమితి అధ్యక్షుడు, కె. హనుమంతరావు స్పెషల్ కలెక్టర్, అధికారులు, అనధికారులు వున్నారు.

భద్రాచలంతో సహా నాలుగు చోట్ల వైర్లెస్ స్టేషను స్థాపన

గోదావరి వరదల హెచ్చరికకై

భద్రాచలం, సెప్టెంబరు 22—మధ్యప్రదేశ్ సరిహద్దులోని పేరూరులోను, భద్రాచలం, కూనవరం, దవళేశ్వరంలోను గోదావరి వరదల గురించి హెచ్చరికలు చేయడానికి వైర్లెస్ స్టేషన్లు నెలకొల్పడం జరుగుతుందని కేంద్ర జల విద్యుత్ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ వి.వి. ప్రసాదరావు నిన్న ఇక్కడ చెప్పారు.

గోదావరి నదీ ప్రవాహం తీరు తెన్నులను గమనించడానికై ఆయన నిన్న ఇక్కడికి వచ్చారు.

అనకాపల్లిలో మహిళల పొదుపు ప్రచారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 22 — అనకాపల్లి పట్టణంలోని గృహిణులలో దుబారాతనాన్ని పోగొట్టి పొదుపరితనాన్ని పెంపొందించడానికి స్టేట్‌బ్యాంకి స్థానిక శాఖ అధికారులు, ఉద్యోగుల భార్యలు గత గురువారంనాడు ఒక కొత్త తరహా ఉద్యమాన్ని ప్రారంభించారు. అంతర్జాతీయ మహిళా సంవత్సరోత్సవంలో భాగంగా వారు ఈ ఉద్యమాన్ని చేపట్టారు.

వారు ఒక బృందంగా పట్టణంలోని ఇంటింటికి వెళ్ళి ఇల్లాండ్రకు దుబారా తనంవల్ల వచ్చే అనర్థాలు, పొదుపరితనం వల్ల కలిగే ప్రయోజనాలనుగురించి వివరించడంతో పట్టణంలోని గృహిణులు 50 జనతా సేవింగ్స్ డిపాజిట్ ఖాతాలను ప్రారంభించారు.

విశాఖ జిల్లాలో కలరా

భీమిలి, కశింకోట సమితులలో 13 మంది మృతి

విశాఖపట్టణం, సెప్టెంబరు 22—విశాఖ జిల్లా భీమిలిపట్నం, కశింకోట ఎంచాయలీ సమితులలో కలరా వ్యాధి సోకి ఇప్పటికి 13 మంది మరణించినట్లు జిల్లా ఆరోగ్య, వైద్య శాఖాధికారి నిన్న తెలియజేశారు.

ఆ ప్రాంతానికి ఆరోగ్య సిబ్బందిని, వైద్య సహాయాన్ని తరలించినట్టు కూడా ఆయన పేర్కొన్నారు.

మాజీ సేరస్థ కుటుంబాలకు భూమి

కాకర్ల గ్రామంలో కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, సెప్టెంబరు 22—ప్రకాశం జిల్లా గిద్దలూరు తాలూకా పెన్నవారిపేట సమితికి చెందిన కాకర్ల గ్రామంలో పూర్వపు సేరస్థులయిన 28 కుటుంబాల బోయవారికి ప్రస్తుతం వంద ఎకరాల భూమిని సహకార వ్యవసాయ క్షేత్రంగా రూపొందించడానికి ఏర్పరచి డి. ఆర్. ఓ. శ్రీ లక్ష్మీనారాయణ మొన్న ప్రారంభోత్సవం చేశారు.

డి. ఐ. జి. శ్రీ థామస్ సభకు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఎన్. శేషారెడ్డి, ఆర్. డి. ఓ. శ్రీ అజీజ్, కోవరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు, వ్యవసాయాభివృద్ధి డైరెక్టరు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ సుబ్బారెడ్డి వందన సమర్పణచేశారు.

ఇందుకు ప్రభుత్వం లక్ష రూపాయల గ్రాంటు ఇచ్చినది.

పప్పు విక్రేతల సంఘం

గిద్దలూరు, సెప్టెంబరు 22—కాస్ మర్చంట్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో శ్రీ ముప్పూరి రామయ్య అధ్యక్షులు, శ్రీ పొట్టి రమణయ్య ఉపాధ్యక్షులు, శ్రీ గంగిశెట్టి పుల్లయ్య కార్యదర్శి, శ్రీ శేగు వేంకటరమణారావు సహకార్యదర్శి, శ్రీ దమ్మాల చిన్నపుల్లయ్య కోశాధికారిగా, సర్వశ్రీ గంగిశెట్టి చిన్నవీరయ్య, అన్నా వేణుగోపాలకృష్ణ, శేగు వేంకటేశ్వర్లు, ఉక్కడపు వేంకటరంగయ్య సభ్యులుగా నూతన కార్యవర్గాన్ని మొన్న ఎన్నుకొన్నారు.

జొన్నలు, బియ్యం స్వాధీనం

గిద్దలూరు, సెప్టెంబరు 22—ఇటీవల గర్రె మల్లికార్జునరావు గిద్దంగిలో 74 బస్తాల జొన్నలను, కొర్లి పుల్లయ్యపు బియ్యపుకొట్టును తనిఖీచేసి 58 బస్తాల బియ్యాన్ని తహశీల్‌దారు శ్రీ ఎస్. ఎ. రహీమ్ స్వాధీనం చేసికొన్నారు.

దౌర్జన్యం

గిద్దలూరు, సెప్టెంబరు 22—ఇటీవల గుర్తు తెలియని దుండగులు చెర్లోపల్లెలో రెండు మేకలను దొంగిలించారు. ఆ దుండగులను శ్రీ ఇరగనబోయిన పెద్దయ్య వెంటాడగా, వాడు అతనిని కర్రలతో కొట్టారు. కర్నూలు ప్రభుత్వపు ఆసుపత్రిలో అయనను చేర్చగా, అక్కడ మరణించాడు. మార్కాపురం డి.ఎస్.పి. శ్రీ మోహన్‌సింగ్ పర్యవేక్షణక్రిందట సి. ఐ శ్రీ శేషగిరిరావు, ఎస్. ఐ. శ్రీ రషీద్ సహకారంతో దర్యాప్తు జరుపుతున్నారు.

పిఠాపురంలో మినీ సూపర్ బజార్

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పిఠాపురం, సెప్టెంబరు 22—సామాన్య ప్రజల జీవన పరిస్థితులను మెరుగు పరచాలన్నదే, సూపర్‌బజార్ల ఏర్పాటులోని అంతర్యమని, అందువల్ల పిఠాపురంలోని సిబ్బంది నిజాయితీగా సేవాతత్పరతతో పనిచేయడం అవసరమని సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు మొన్న పిఠాపురంలో మనోరమ మినీ సూపర్ బజారుకు ప్రారంభోత్సవం జరిపిన సందర్భంలో పేర్కొన్నారు.

పిఠాపురం మహిళా సంక్షేమ సహకార సంఘం సభ్యులకు ఆరు కుట్టు మిషన్‌లను, రజకులకు తొమ్మిది ఇస్త్రీ పెట్టెలను మంత్రి పంచిపెట్టారు.

ప్రారంభంలో శాసన సభ్యులు శ్రీ చెరుకువాడ వెంకటరత్నం, శ్రీయాళ్ళ సూర్యనారాయణమూర్తి ప్రసంగించారు. మాజీ చైర్మన్ శ్రీ డి.ఏ కె. సూర్యారావు వందన సమర్పణ చేశారు.

పిఠాపురం సూపర్‌బజార్ పాలకవర్గం

కాకినాడ, సెప్టెంబర్ 22— పిఠాపురంలో 19వ తేదీన సూపర్‌బజార్ కమిటీకి ఈ క్రిందివారిని ప్రభుత్వం డైరెక్టర్లుగా నామినేట్ చేసినది:

కాకినాడ రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, కాకినాడ కో ఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రారు, పిఠాపురం కో పరేటివ్ సబ్‌రిజిస్ట్రారు మేనేజింగు డైరెక్టరుగా వ్యవహరిస్తారు.

సర్వశ్రీ దామర్ల మాదవరావు, కె. మాణిక్యం, నాగిరాజు వెంకటపతిరాజు, ఆర్. వి. సీతారామస్వామి, సడిపల్లి వెంకటేశ్వర్లు, చక్రవర్తుల అప్పలరాజు, సాంబాటుల కొండరాజు, కొప్పన వెంకటచంద్రమోహనరావు, ఎం.ఎల్.ఏ. చెరుకువాడ వెంకటరత్నం, ఎం. ఎల్. ఎ. యాళ్ళ సూర్యనారాణమూర్తి, శ్రీమతి రావుల రత్నం, శ్రీమతి సుగుణ జీపమణి డైరెక్టర్లు.



గుంటూరు జిల్లా వినుకొండ తాలూకా బండలమొట్టు ప్రాంతంలోని అగ్నిగుండాల ప్రాజెక్టులో కేంద్ర ఉక్కు, గనుల శాఖ సహాయ మంత్రి శ్రీ చంద్రజిత్‌యాదవ్ ప్రారంభోత్సవం చేసిన రెడ్‌క్రాస్ సెంట్రేటర్



అగ్నిగుండాల ప్రాజెక్టులోని రెడ్ క్రాస్‌సెంట్రేటర్ విభాగంలోని బాల్‌మిల్

పెడ్యూల్డ్ కులాలు, గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వ చర్యలు

—రాష్ట్ర మంత్రి శ్రీ భాట్టం వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, సెప్టెంబరు 22—అభివృద్ధి కార్యక్రమాల బడ్జెట్టులో షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్‌జాతుల స్థితిగతులను మెరుగుపరచడానికి 10 శాతం, మూడు శాతం కేటాయించే విషయమై ప్రభుత్వం తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు సాంఘిక సంక్షేమ, సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి వెల్లడించారు.

దారమిట్టవద్ద 2 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించిన సాంఘిక సంక్షేమ కాలేజి గరల్స్ హాస్టల్ భవనానికి విన్న ప్రారంభోత్సవం చేస్తూ హరిజన, గిరిజనులలో ఉన్నత విద్యావివృద్ధికోసం ఆ తరగతులకు చెందిన కాలేజి విద్యార్థులందరికీ హాస్టల్సు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నట్టు వెల్లడించారు.

ప్రతి జిల్లాలోను హరిజన, గిరిజనుల జనాభా ప్రాతిపదికగా ఉద్యోగాలు ఇవ్వాలని ఆయన సూచించారు.

హరిజనుల, గిరిజనుల స్థితిగతులను మెరుగుపరచడానికి ఒక మోడుగుగాగాక, జనాభా ప్రాతిపదికపై కేంద్రం ప్రణాళిక, ప్రణాళికేతర నిధులను మంజూరుచేయాలని శ్రీ భాట్టం విజ్ఞప్తి చేశారు.

ప్రొమోషన్ల విషయంలో రిజర్వేషన్ నిబంధనలను హరిజన, గిరిజన ఉద్యోగులకు, అంతర్వర్ణ వివాహాలు చేసుకొన్న వారికి, వారి పిల్లలకుకూడా వర్తింపజేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ సలహాసంఘం ఒక తీర్మానం ఆమోదించిందనికూడా ఆయన చెప్పారు. ఇందుకోసం అవసరమైతే రాజ్యాంగాన్ని సవరించాలని కూడా తాము సూచించినట్టు మంత్రి వెల్లడించారు.

గిరిజనుల స్థితిగతులను మెరుగుపరచడానికి ఉద్దేశించిన నిధులను గిరిజనులు లేని చోట్ల గురించిన జాతులకోసం వినియోగించవలసిందిగా పంచాయతీసమితి సంస్థలను ప్రభుత్వం ఆదేశించినట్టు జారీ చేసిందనికూడా మంత్రి పేర్కొన్నారు.

సభకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టర్ శ్రీ పి. అర్జునరావు మాట్లాడుతూ బలహీన వర్గాల స్థితిగతులను మెరుగు పరచడానికి ఉద్దేశించిన పథకాలను జయప్రదంగా అమలు పరచడానికి ప్రజాసహకారం అవసరమని పేర్కొన్నారు.

జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ ఎం. గోపాలకృష్ణారెడ్డి మాట్లాడుతూ, బలహీన వర్గాలకుచెందిన ప్రతిభావంతులైన విద్యార్థులకోసం ప్రతి జిల్లాలోను మోడల్ స్కూల్స్ నెలకొల్పాలని కోరారు.

జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి మాట్లాడుతూ, ఈ హాస్టల్ విద్యార్థులకోసం విద్యావంతులైన యువకులు ప్రత్యేకంగా శిక్షణా తరగతులను నిర్వహించవచ్చునని సూచించారు.

ఈ సభలో శ్రీ ఏనుగు పట్టాభిరామిరెడ్డి, శ్రీ ఎ. వెంకటసుబ్బయ్య కూడా మాట్లాడారు.

సభా ప్రారంభంలో జిల్లా సాంఘిక సంక్షేమాధికారి శ్రీ పి. గోవిందప్ప స్వాగతం చెప్పారు.

జిల్లా పబ్లిక్ రిలేషన్స్ అధికారి శ్రీ పి. పెంచలయ్య వందన సమర్పణ చేశారు.

హరిజనులకు ఇళ్ళ స్థలాల పట్టాలు

పెదరాయవరంలో మంత్రి శ్రీ భాట్టంచే పంపిణీ

("ఆంధ్రజ్యోతి ప్రతినిధి")

కాకినాడ, సెప్టెంబరు 22 — రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీభాట్టం శ్రీరామమూర్తి ఇక్కడికి 40 కిలోమీటర్ల దూరాన వున్న రంగంపేట సమితికి చెందిన పెదరాయవరం గ్రామంలో వెనుకబడిన తరగతులవారిలో సహా హరిజనులకు 120 ఇళ్ళస్థలాల పట్టాలను పంపిణీచేశారు. ఆయన రంగంపేట సమితి జాయింట్ ఫార్మింగ్ సొసైటీ సభ్యులకు దుక్కి పెడ్లను, వ్యవసాయ పరికరాలను కూడా పంపిణీచేశారు.

రంగంపేట సమితి అధ్యక్షుడు శ్రీ వి. వి. లక్ష్మీపతిరావు శాసన సభ్యుడు శ్రీ ఎంతం పద్మనాభం కూడా మాట్లాడారు.

కాకినాడ పేరాజుపేటలో స్కూలు భవన ప్రారంభం

కాకినాడ పేరాజుపేటలో 25 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన పాఠశాల భవనానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మొన్న ప్రారంభోత్సవం చేస్తూ,

ఈ పాఠశాల భవననిర్మాణానికి అయిన ఖర్చులను జిల్లా కోపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ విరాళంగా ఇచ్చింది.

పాఠశాల భవనం ప్రారంభోత్సవం రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి అధ్యక్షత వహించారు. శాసనసభ్యుడు, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ రెమళ్ళ తిరుపతిరావు, లోపల్లి కృష్ణప్రభృతులు ఛాయాచిత్రాన్ని ఆవిష్కరించారు.

సభలో పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. శ్రీరామసంజీవరావు మాట్లాడారు. తొలుత శాసనమండలి సభ్యురాలు శ్రీమతి వై. సావిత్రీదేవి (కార్యదర్శిని) స్వాగతం చెప్పారు. శ్రీ నూతిక్కట్టు కోటయ్య వందనసమర్పణ చేశారు.

తుపాకులు, నాటు బాంబుల స్వాధీనం

కడప జిల్లా గ్రామాలలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కడప, సెప్టెంబరు 22— కడప జిల్లాలో తగాదాలు వున్న గ్రామాలలో ముఠాలవారి వద్ద లైసెన్సు లేకుండా వున్న 74 తుపాకులను, 12 నాటు బాంబులను సబ్‌రిజిస్ట్రేట్ పోలీసు అధికారులు స్వాధీనం చేసుకున్నట్టు జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ రాజన్ స్థానిక ఆంధ్రజ్యోతి విలేకరికి చెప్పారు.

ఈ జిల్లాలో ముఠా తగాదాలు ఇకముందు తలెత్తకుండా పుండేందుకు వీలుగా ముందుగానే జాగరూక చర్యలు తీసుకొనడానికి పోలీసు అధికారులు కృతనిశ్చయులై వున్నట్టు ఆయన వివరించారు.

పల్లెలు-బస్తీలు

చిత్తూరు

రాయల కళాభారతి జిల్లా యువ రచయితల సంఘం ఆధ్వర్యాన ఇటీవల కేంద్ర గ్రంథాలయ భవనంలో కవి సమ్మేళనం జరిగినది. కార్యదర్శి శ్రీ పాయసం సుబ్రహ్మణ్యం స్వాగతం పలికారు. సభకు జిల్లా వెషన్సు జడ్జి శ్రీ కె. పి. నారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ కె. వి. ఆచార్య ఉపన్యసించారు. సంస్థ అధ్యక్షులు శ్రీ బి. ఎన్. మూర్తి నివేదికను వినిపించారు.

గిద్దలూరు

ఇక్కడకు సమీపాన రాచర్ల సమష్టి వ్యవసాయ క్షేత్రంలో నివసిస్తున్న 40 కుటుంబాలవారి సౌకర్యార్థం ప్రాథమిక పాఠశాలను మొన్న ప్రకాశం జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ ముత్తుమల ధాస్కరరెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సభకు తహసీల్దారు శ్రీ ఎస్. ఎ. రహీమ్ అధ్యక్షత వహించారు. బి.డి.ఓ. శ్రీ వి. ఎల్. నరసింహారావు, శ్రీ యు. రమణయ్య ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ ఈశ్వరరెడ్డి రౌలుత స్వాగతం పలికారు. ఫారమ్ మేనేజరు శ్రీ నరసయ్య చివరిలో వందన సమర్పణ కావించారు.

కరీంనగర్

హుస్నాబాద్ సమితికి చెందిన తంగళ్ళపల్లిలో నివసించే అయిదేండ్లలోపు బాలబాలికలకు "టిటనస్" "హూపింగ్"దగ్గు "డిఫ్తీరి"యావంటి వ్యాధులు రాకుండా చేయడానికి ఇమ్యూనైజేషన్ కార్యక్రమానికి సమితి అధ్యక్షులు శ్రీ టి రామమూర్తిరెడ్డి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ఆయన పంచాయతీ సర్పంచ్ శ్రీ టి. లింగారెడ్డి నేవలను కొనియాడారు. హుస్నాబాద్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి. వెంకటేశ్వరరావు, డాక్టర్ అలకా మాట్లాడారు.

కడప

రాష్ట్ర సమాచార, పౌరసంబంధ శాఖ నూతన వ్యవస్థీకరణ కారణంగా ఇటీవల కడపజిల్లా పులివెందులలో రేడియో సూపర్‌వైజర్ కార్యాలయాన్ని జిల్లా అసిస్టెంటు రేడియో ఇంజనీరు శ్రీ కె. పీతారామయ్య ప్రారంభించారు. సూపర్‌వైజర్ శ్రీ డి. కృష్ణమునిరెడ్డి అజమాయిషీలో పులివెందుల, కమలాపురం, ముద్దనూరు సమితులకు చెందిన 162 రేడియో సెట్లు వుంటవి.

హుజూరాబాద్

ఇటీవల కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ ప్రభుత్వ జూనియర్ కాలేజి ఆడిటోరియంలో సాహిత్యసమావేశం నులాన్నాబాద్ జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఎల్. కిషన్‌రావు అధ్యక్షతన జరిగినది. వరంగల్లు స్నాతకోత్తర కేంద్రం తెలుగుశాఖ రీడరు డాక్టరు జె. వి. సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ వెన్నవరం ఈదారెడ్డి ముఖ్యఅతిథిని పరిచయం చేశారు.

కర్నూలు సిల్వర్ జూబిలీ కాలేజి ఆదర్శం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, సెప్టెంబరు 22— దేశంలో మొట్ట మొదటసారిగా నెలకొల్పిన సిల్వర్ జుబ్లీ కాలేజినుంచి శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పరీక్షలకు వెళ్ళిన 116 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

వీరిలో 87 మంది ప్రథమశ్రేణిలో పాస్‌కాగా, 27 మంది ద్వితీయశ్రేణిలోను, ఇద్దరు మాత్రమే తృతీయశ్రేణిలోను ఉత్తీర్ణులైనారు. ఎం.పి.సి గ్రూపుకు చెందిన 48 మంది విద్యార్థులు మొదటి శ్రేణిలోనే ఉత్తీర్ణులైనారు.

చిన్న తగాదావల్ల తమ్మునిచే అన్న హత్య

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిత్తూరు, సెప్టెంబరు 22 — స్వల్ప తగాదాను పురస్కరించుకొని మొన్న రాత్రి జానకరపల్లి గంగరాజు అనే హరిజనుడు తన అన్న ఎతిమాలెని కత్తితో పొడిచి పారిపోయాడు. చిత్తూరు ఒకటవ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ రంగప్ప కేసు దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవపరీక్ష కోసం ప్రభుత్వ ఆస్పత్రికి పంపారు. గంగరాజును పోలీసులు అరెస్టు చేశారు.

సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టరుకు ముఖ్యమంత్రి ప్రశంస

("ఆంధ్రజ్యోతి" ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22— సింగరేణి కాలరీస్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.ఎస్. రామన్ ఎంతో చిత్తశుద్ధితో, నిజాయితీగా కష్టపడి పనిచేసి, బాగా ఉత్పత్తిని పెంచి, కాలరీస్ అభివృద్ధికి కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మొన్న ఇక్కడ ప్రశంసించారు.

ఆయనను తాను మందలించినట్టు ఇటీవల వచ్చిన వార్తలు అసత్యమని శ్రీరావు అన్నారు.

శ్రీ రామన్ కృషిని ముఖ్యమంత్రి ప్రశంసించారు.

ప్రొఫెసర్‌పై ఆరోపణలు

దర్యాప్తుకు కమిటీ నియామకం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్నం, సెప్టెంబరు 22— ఆంధ్ర యూనివర్సిటీలో హ్యూమన్ జెనిటిక్స్ ప్రొఫెసర్ పరీక్ష పత్రాలను విద్యార్థులకు ముందుగా వెల్లడించారన్న ఆరోపణ గురించి దర్యాప్తు జరపడానికి సిండికేట్ ఒక కమిటీని నియమించింది.

ఈ ఆరోపణలను పురస్కరించుకొనే ఇటీవల ఆ ప్రొఫెసర్‌ను యూనివర్సిటీ సస్పెండ్ చేసిన విషయం పాఠకులకు విదితమే.

విశాఖ రేవులో నౌక నుంచి 60 వేల రూపాయల విదేశీ వస్తువుల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విశాఖపట్టణం, సెప్టెంబరు 22—విదేశీ మద్యానికి సంబంధించిన 30 కేసులతో సహా 60 వేల రూపాయలు విలువచేసే విదేశీ వస్తువులను కస్టమ్స్ అధికారులు నిన్న విశాఖ రేవులోని భారతీయ నౌక ఎం.వి. జగదర్శన్ నుంచి స్వాధీనం చేసుకున్నారు.

కడచిన తొమ్మిది రోజులుగా వారు ఈ నౌకను సోదా చేస్తున్నారు.

కస్టమ్స్ శాఖ అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ వి.ఎం. మొహిద్ పత్రికలవారితో మాట్లాడుతూ తాము బ్లోయర్‌లో విదేశీ మద్యం కేసువున్నట్టు కనుగొన్న తరువాత నౌకపై 24 గంటల కాపలాను ఏర్పాటుచేసినట్టు, సోదా కొనసాగిందనన్నట్టు తెలిపారు.

ఈ నౌకలో వశపరచుకున్న విదేశీ వస్తువులలో షేవర్‌కార్డర్లు, విదేశీ సిగరెట్లు పెర్‌ఫ్యూమ్స్ కాస్మెటిక్స్, వీరెలు, ట్రాన్సిస్టర్లు వున్నాయన్నారు.

ఎం. వి. జగదర్శన్ నౌక బొంబాయిలోని ఒక ప్రైవేటు షిప్పింగ్ కంపెనీకి చెందినది అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోనుంచి గోధుమ రవాణాకై కిరాయికితీసుకున్న నౌక అని, ఇది సింగపూర్‌మీదుగా గత 10న విశాఖరేవుకు చేరిందని, అప్పటినుంచి దీనిని సోదాచేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

హనుమకొండలో బంగారం ఆభరణాల పట్టివేత

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్లు, సెప్టెంబరు 22— డివిజనల్ సెంట్రల్ ఎక్సయిజ్ సిబ్బంది ఇటీవల హనుమకొండలో దాడులు జరిపి, భూరాలాల్, రామ్‌గోపాల్ అనే వడ్డీ వ్యాపారుల వద్ద రెండు కిలోల 950 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నిన్న ఒక అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ బంగారం ఆభరణాల విలువ 17,700 రూపాయలనికూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇది 1968 స్వర్ణ నియంత్రణచట్టాన్ని ఉల్లంఘించడమేనని కూడా ఆ పత్రికాప్రకటనలో తెలియజేశారు.

వినుకొండ ఖనఖా బ్యాంకికి పాలకవర్గం నియామకం

వినుకొండ, సెప్టెంబరు 17— గుంటూరు జిల్లా వినుకొండ తాలూకా భూమి ఖనఖా బ్యాంకికి మొన్న ఈకింది వారిని ప్రభుత్వం నియమించినది.

శ్రీ చెరుకూరి కోటయ్య చెయిర్మన్, శ్రీ అనుముల వెంకటేశ్వర్లు వైస్‌చైర్మన్

సర్వశ్రీ గోనుగుంట్ల మన్నేపల్లి, అనఖా కోటేశ్వరరావు, కొత్త జానకి రామయ్య, మైదర్ల సుబ్బారెడ్డి, బండారి విశ్వనాథం, మల్లావరపు నారయ్య, (డైరెక్టర్లు)

శ్రీ పీసపాటి నీలకంఠయ్య (అఫిషియల్ పర్సన్)

ఈ సందర్భంగా బ్యాంకిలో ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీ సూరాబత్తుని సంజీవు, డాక్టరు సాంబయ్య తదితరులు మాట్లాడారు. బ్యాంకి సెక్రటరీ శ్రీ ఎస్. శివరామశాస్త్రి వందనసమర్పణం చేశారు.

కర్ణాటక రాష్ట్రంలోని అన్ని సినిమా హాల్స్ అక్టోబర్ రెండవ తేదీన ఒక ప్రదర్శనానికి వచ్చే డబ్బును ప్రధాని సహాయనిధికి విరాళంగా ఇవ్వడానికి నిశ్చయించినట్టు బెంగుళూరు వార్త.



గ్లూకోస్-డి మీకు తక్షణ శక్తిని ఇస్తుంది!

మెదడు శరీరంలోని అణువణువుకు శక్తిని అందుబాటులోకి తెస్తుంది. మీ శక్తి నిజానికి గ్లూకోస్ ద్వారా పూర్తిగా లభ్యం అవుతుంది. ఉత్పన్నమయ్యే గ్లూకోస్‌ను గ్లూకోస్-డి ద్వారా భర్తీ చేసుకుని, తద్వారా శారీరకమైన వివిధ కార్యక్రమాలకు కూడా కావలసిన శక్తిని పొందండి. ఉపశమనమైన గ్లూకోస్-డిని టీలో, టిఫిన్‌లో, పళ్ళరసంలో లేదా దానంతట దానినే తీసుకోవచ్చును.

శరీరాన్ని నిముషాల్లో శక్తివంతం చేస్తుంది.

గ్లూకోస్-డి®

4GP/GL/327/74

ఆగ్నేయ రైల్వే

దుర్గపూజ సెలవులకు ప్రత్యేకమైన రైళ్ళు

ప్రయాణీకుల సౌకర్యార్థం ఆగ్నేయ రైల్వేవారు హౌరానుండి పూరీకి రెండు రైళ్లు పరియు తిరిగి వెనుకకు, హౌరానుండి మద్రాసుకు రెండురైళ్లు పరియు హౌరానుండి బొంబాయికి ఒక రైలు మొత్తం ఎనిమిది మొదటి పరియు రెండవతరగతి సౌకర్యములతో (రెండవతరగతిలో స్లీపింగ్ సౌకర్యముతో) నడుపబడును. సరియైన రద్దీకి లోనైన ఈ రైళ్ల దీర్ఘపథ చార్టులు బడిన విధముగా హౌరా నుండి బయలుదేరును.

హౌరా నుండి పూరీ

హౌరా	ది. 9.10.75 పరియు 10.10.75 గం॥ 15-05లకు బయలుదేరును
పూరీ	ది. 10.10.75 పరియు 11.10.75 గం॥ 00-30లకు చేరును

పూరీ నుండి హౌరా

పూరీ	ది. 18.10.75 పరియు 19.10.75 గం॥ 12.10లకు బయలుదేరును
హౌరా	ది. 19.10.75 పరియు 20.10.75 గం॥ 03.45లకు చేరును

హౌరా నుండి మద్రాసు

హౌరా	ది. 11.10.75 పరియు 13.10.75 గం॥ 21-25లకు బయలుదేరును
వాల్తేరు	ది. 12 10.75 పరియు 14.10.75 గం॥ 18.45లకు చేరును
	ది. 12.10.75 పరియు 14.10.75 గం॥ 19-00లకు బయలుదేరును
మద్రాసు	ది. 13.10.75 పరియు 15.10.75 గం॥ 22-00లకు చేరును

హౌరానుండి బొంబాయి (పరియా నాగపూర్)

| |

రవీంద్రభారతిలో కూచిపూడి నృత్యప్రదర్శన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22— సుప్రసిద్ధ నర్తకులు శ్రీ రాజా, శ్రీమతి రాధా రెడ్డి కూచిపూడి నృత్యప్రదర్శన మొన్న నాయంత్రం రవీంద్రభారతిలో జరిగింది.

దాదాపు రెండున్నర గంటలు జరిగిన ఈ ప్రదర్శనలో ఇరువురు కలిసి ప్రదర్శించిన నవరస శ్లోకం, దశావతారాలు అతిస్వరం గొప్పగా రక్తికట్టాయి.

శ్రీ వనమాల వరదాచార్యులు వ్రాసిన శింగటూపాల కథాన్ని శ్రీమతి రాధ ప్రదర్శించారు. దీనికి శ్రీ రాజా ప్రత్యేకంగా నృత్యకల్పన చేశాడు. ఇద్దరు కళాకారుల ఎద విద్యాసంలోను ఎంతో వేగం, హుందాతనం వున్నాయి.

ఒక్కొక్క నృత్యాన్ని సంక్షిప్తపరచి, భావానికి భంగంరాకుండా వారు ప్రదర్శించారు.

గవర్నర్ శ్రీ ఓబుల్ రెడ్డి ముఖ్య అతిథిగా వచ్చి నృత్య కళాకారులకు "మెమెంటో"లు బహూకరించారు.

శ్రీ ఓబుల్ రెడ్డి ప్రసంగిస్తూ, నృత్య కళాకారుల కళాకౌశల్యాన్ని మెచ్చుకున్నారు. తెలుగుదేశంలో అభ్యుదయ కూచిపూడి బాణిని ప్రచారం చేయడానికి శ్రీ రెడ్డి దంపతులు ఢిల్లీనుంచి హైదరాబాద్ వచ్చి, స్థిరపడదాలని గవర్నర్ సూచించారు.

రెవిన్యూ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. కేశవ్‌జి స్మారకసంఘం ఆధ్వర్యాన ఈ నృత్య ప్రదర్శన ఏర్పాటయింది.

'కన్యాశుల్కం నాటకం తెలుగువారి గొప్ప వారసత్వం'

డాక్టర్ దివాకర్ల వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 22—రాష్ట్ర సమాచారకేంద్రంలో జరిగిన శ్రీ గురజాడ అప్పారావు జయంతి ఉత్సవాల సందర్భంగా డాక్టర్ దివాకర్ల వెంకటావధాని ప్రసంగిస్తూ, 'కన్యాశుల్కం' నాటకం తెలుగువారి గొప్ప వారసత్వం అన్నారు. సంఘ సంస్కరణ, భాషా సంస్కరణ, నాటకరంగ సంస్కరణలను ఈ నాటకం ద్వారా రచయిత సాధించారని డాక్టరు వెంకటావధాని వివరించారు.

కులం, మతం వంటివాటితో నిమిత్తం లేకుండా ప్రజలందరుకలిసిమెలిసి ప్రశాంతంగా జీవించే ఏకైక ప్రపంచాన్ని "ముత్యాలసరం"లో శ్రీ అప్పారావు వూహించారని శ్రీ డాక్టర్ వెంకటావధాని అన్నారు. శ్రీ గురజాడ గొప్ప దేశభక్తుడు. ఆయన వ్రాసిన "దేశమంటే మట్టికాదోయ్—దేశమంటే మనుషులోయ్" అనే గేయం ఆయనకు శాశ్వత కీర్తిని సంపాదించిపెట్టిందని డాక్టరు వెంకటావధాని పేర్కొన్నారు.

సమాచార, ప్రజా సంబంధాల శాఖ డైరెక్టరు శ్రీమతి రాజ్యం నిస్తూ ప్రసంగిస్తూ నాటక రచయితలలో శ్రీ గురజాడ అగ్రస్థానం అలంకరిస్తారన్నారు.

సమాచార, ప్రజా సంబంధాల శాఖ డెప్యూటీ డైరెక్టర్ శ్రీ ఎన్.వి. గోపాలకృష్ణ సభికులకు స్వాగతం చెప్పారు. అసిస్టెంట్ డైరెక్టరు శ్రీ క్రోవి రామారావు వందనసమర్పణ చేశారు.



లోయర్ సీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకానికి సంబంధించిన జనరేటర్‌కు చెందిన మోటారు దృశ్యమిది. దీన్ని ఖమ్మం జిల్లా పుల్లూరు పవర్‌హౌస్‌లో అమర్చారు. దీనిబరువు 330 టన్నులు

ఒకే సంస్థగా ఢిల్లీలో ఆంధ్రుల సంఘాల విలీనీకరణ

—శ్రీ రఘురామయ్య హితవు

న్యూఢిల్లీ, సెప్టెంబర్22—రాజధానిలో గల ఆంధ్రుల సాంస్కృతిక సంస్థలన్నీ ఒకటి కావాలని, డివిజన్లుగా పనిచేయాలని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య హితవు చెప్పారు.

అలాంటి ఏకైకసంస్థ ఏర్పడినపుడు సమర్థంగా పనిచేసేందుకు భవనం ఏర్పాటు చేయగలనని హామీ ఇచ్చారు.

నాటకం, నృత్యం సంగీతం ప్రోత్సాహానికి ఏర్పడిన దక్షిణ భారత నటీ నటసమాఖ్య అనే ఆంధ్రసంస్థకు 18 వ వార్షికోత్సవం సందర్భంగా సభకు అధ్యక్షత వహిస్తూ అలా అన్నారు.

సమాఖ్య చరమ రాత్రి. వాంచెడ్ ఫాదర్స్ నాటికలను ప్రదర్శించింది. భానుమతి వాయులీనం కచేరిచేసింది.

ఆర్.టి.సి. సిబ్బంది విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబరు 22— కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కరవు భత్యం రోడ్ రవాణా కార్పొరేషన్ కార్మికులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ జాతీయ మజ్‌దూర్ సంఘం ఏకగ్రీవంగా తీర్మానించింది.

మొన్న జరిగిన ఈ సంఘం రాష్ట్ర శాఖ సమావేశానికి మహమ్మద్ ఇబ్రహీం అధ్యక్షత వహించారు.

వచ్చేనెల 3 వ వారంలో విద్యార్థినుల మహాసభ

హైదరాబాద్, సెప్టెంబరు 22— అంతర్జాతీయ మహిళా సంవత్సర కార్యక్రమంలో భాగంగా విద్యార్థినుల మహాసభను వచ్చేనెల మూడవ వారంలో ఏర్పాటు చేయాలని ఇటీవల ఇక్కడ జరిగిన నగర విద్యార్థినుల సమావేశంలో నిర్ణయించారు. విశ్వవిద్యాలయ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు వసంతా అయ్యంగార్ సమావేశానికి అధ్యక్షత వహించారు. విద్యార్థినుల మహాసభ సందర్భంగా సాంస్కృతిక పోటీలు, కళా ప్రదర్శన ఏర్పాటుచేయాలని కూడా ఆ సమావేశంలో నిర్ణయించారు.

ఎస్.ఎస్.సి. పరీక్ష వ్రాసే స్త్రీలకు ప్రత్యేక సదుపాయం

రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 22— పాఠశాలలో చదవవలసిన అవసరం లేకుండా ఏడవ తరగతి కామన్ పరీక్ష ప్యాస్ కావలసిన అవసరం లేకుండానే, 15సంవత్సరాల వయస్సు పైబడిన మహిళలు ఎస్.ఎస్.సి. పరీక్షకు ప్రయివేట్ అభ్యర్థులుగా హాజరు కావచ్చునని రాష్ట్ర విద్యాశాఖ స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

అయితే ఈ విద్యా సంవత్సరంలో ఆగస్టు 31 వ తేదీనాటికి వారి వయస్సు 15 లేదా అంతకుమించి వుండాలి.

ఏడవతరగతి పరీక్షలో ఉత్తీర్ణులై ఆగస్టు 31 తేదీనాటికి 16, అంతకుమించిన వయస్సుగల విద్యార్థినులు ఏడవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణులైన మరుసటి సంవత్సరంలో పరీక్ష వ్రాయవచ్చును.

ఏడవ తరగతి పరీక్షకు హాజరు కావడానికి ఆగస్టు 31 వ తేదీ నాటికి 11 సంవత్సరాలకు తక్కువ కాకుండా వుండాలి. ఆసలు స్కూలుకు వెళ్ళినా, వెళ్ళపోయినా పరిగణింపరు.

వాణిజ్య పన్నులపై 24 న హైదరాబాద్‌లో వర్క్‌షాప్

హైదరాబాద్, సెప్టెంబరు 22—వాణిజ్య పన్నుల విషయంలో ఈ నెల 24 వ తేదీన భైరఠాబాద్‌లోని ఇంజనీర్స్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ శిబిరం ప్రారంభమవుతుంది.

రాష్ట్ర పారిశ్రామిక వాణిజ్య మండలి సమాఖ్య ఆధ్వర్యంలో జరిగే ఈ వర్క్‌షాపును ఆర్థిక మంత్రి శ్రీ రంగారెడ్డి ప్రారంభిస్తారు.

హైదరాబాద్ నుంచి శ్రీ డి. ఆంజనేయులు బదిలీ

హైదరాబాద్, సెప్టెంబరు 22—ఇక్కడి ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోలో సమాచారశాఖ అధికారిగా పనిచేస్తున్న శ్రీ డి. ఆంజనేయులు మద్రాస్‌లోని ఆకాశవాణి వార్తల విభాగం సీనియర్ కరస్పాండెంటుగా బదిలీ అయారు.

దేశ రక్షణశాఖ ప్రజా సంబంధాల అధికారిగా ఇక్కడ పనిచేస్తున్న శ్రీఎస్. వెంకటరత్నం ఈ నెల 18 వ తేదీనుంచి పి. ఐ. బి. లో సమాచారశాఖ అధికారి బాధ్యతలను శ్రీ ఆంజనేయులు వద్దనుంచి స్వీకరించారు.

అక్రమంగా మత్తుపదార్థాలు అమ్మిన 10 మంది అరెస్టు

హైదరాబాద్, సెప్టెంబరు 22—నగరంలో నాలుగురోజులు జరిపిన దాడులలో అక్రమంగా సారా, కల్లు అమ్ముతున్న 9 మంది వ్యక్తులను ఎక్సయిజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టుచేశారు.

గంజాయి, నల్లమందు అక్రమంగా అమ్ముతున్న మరొక వ్యక్తిని అధికారులు అరెస్టుచేశారు. (జంటనగరాల) హైదరాబాద్ ఎక్సయిజు శాఖ అసిస్టెంట్ కమీషనరు శ్రీ ఎం. రమణారెడ్డి ఈ దాడులు జరిపిస్తున్నారు.

లారీ బోల్తాపడి నల్గురి మృతి

హైదరాబాద్, సెప్టెంబర్ 22—చిత్తూరు జిల్లా రామసుప్పం నుంచి పెర్నంబట్‌కు చింతపండు తీసుకుపోతున్న ఒక లారీ తుపాకి—చేనువల్లి సమీపంలో బోల్తాపడి, అందులోని నలుగురు కూలీలు మరణించినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది. పరణించిన నలుగురిలో ముగ్గురు స్త్రీలు, ఒక పురుషుడు.

వాలీబాల్ మినీ నేషనల్స్

తమిళనాడు బాలురజట్టుకు ఛాంపియన్ షిప్

హైదరాబాద్, సెప్టెంబరు 22—మొట్టమొదటి సారిగా ఇక్కడ 14 సంవత్సరాలలోపు పిల్లలకు జాతీయ స్థాయిలో జరుగుతున్న వాలీబాల్ మినీ ఛాంపియన్ షిప్ తమిళనాడు బాలుర జట్టు సాధించుకొన్నది.

మణిపూర్ జట్టును 15—9, 15—1 స్కోరుతో ఓడించింది.

బాలికల ఛాంపియన్‌షిప్ తమిళనాడు జట్టును 15-3, 15-1 స్కోరుతో ఓడించి పశ్చిమ బెంగాల్ కైవసం చేసుకున్నది.

ప్రత్యర్థుల బంతిని ఎదుర్కొనడంలో, వారికి బంతి అందకుండా స్లేపింగ్ ఇవ్వడంలో మణిపూర్‌జట్టు సామర్థ్యం చూపిన రెండవ అటలో నైపుణ్యం కోల్పోయింది,

ఇంటర్ రైల్వే క్రికెట్ టోర్నమెంట్స్

హైదరాబాద్, సెప్టెంబరు 22—ఇక్కడ జరుగుతున్న ఇంటర్ రైల్వే క్రికెట్ టోర్నమెంట్స్‌లో దక్షిణమధ్య రైల్వే జట్టు మొదటి ఇన్నింగ్స్ ఆధిక్యతతో సెమీ ఫైనల్‌కు చేరింది.

కడచిన సంవత్సరం పోటీలలో సెమీ ఫైనల్స్‌లో విజయం సాధించిన తూర్పు రైల్వేపై ఈ విజయం సాధించింది.

తిరుపతిలో జూనియర్ క్రికెట్ పోటీలు

తిరుపతి, సెప్టెంబరు 22— నిన్న ఇక్కడ ప్రారంభమైన ఇంటర్ అసోసియేషన్ జూనియర్ క్రికెట్ పోటీలలో నిన్న ఆట ముగిసేసరికి ఆంధ్ర జట్టు ఆరు వికెట్లు కోల్పోయి, 39 పరుగులు చేసింది.

అంతకుముందు కేరళ జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 55 పరుగులకు ఆలౌట్ అయింది.

శ్రీలంకలో భారత జట్టు

కొలంబో, సెప్టెంబరు22—కొలంబో క్రికెట్ క్లబ్ గ్రౌండ్స్‌లో నిన్న శ్రీలంక ప్రెసిడెంట్ ఎలెవెన్ జట్టుకు, వడేకర్ జట్టుకు మధ్య జరిగిన క్రికెట్ పోటీ డ్రా అయింది.

వడేకర్ జట్టు ఓటమినుంచి తప్పించుకుని తృటిలో విజయాన్ని జారవిడుచుకొన్నది.

క్విక్ మెయిల్ సర్వీసులో ఆంధ్రకు అగ్రస్థానం

గుంటూరులో పి. ఎం. జి. శ్రీ రాఘవాచారి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు 22— క్విక్ మెయిల్ సర్వీసులో ఆంధ్ర ప్రాంతం మొత్తం దేశంలో అగ్రస్థానం వహించింది. ప్రత్యేకించి మెయిల్ కోచీలను ప్రవేశ పెట్టినట్టు పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ రాఘవాచారి నిన్న ఇక్కడ ప్రకటించారు.

అఖిలభారత తపాలా ఉద్యోగుల సంఘం గుంటూరు డివిజన్ బ్రాంచి వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ అలా అన్నారు.

గుంటూరులో అరండల్‌పేట, కలెక్టర్ ఆఫీసులలో తపాలా కార్యాలయాల భవనాల నిర్మాణం త్వరగా జరుగుతుందని వివరించారు.

పోస్టల్ ఉద్యోగుల కాలనీ నిర్మాణానికి ప్రభుత్వం సహాయం కోరడం జరుగుతుందనికూడా శ్రీ రాఘవాచారి పేర్కొన్నారు.

పోస్టాఫీసుల ఆదాయం పెరగడానికి ఆఫీసులలో వాణిజ్య ప్రకటనలను ప్రోత్సహించాలని, అందుకు ఉద్యోగుల తోడ్పాటు అవసరమని ఆయన సూచించారు.

వరద బాధితుల సహాయానికి ఉద్యోగుల వితరణ అవసరమని పోస్టుమాస్టర్ జనరల్ అన్నారు.

గుంటూరు డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ కె. రామకృష్ణ మాట్లాడుతూ, ఓవర్‌టైమ్ బిల్లులను తగ్గించాలని ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర సర్కిల్ ఉద్యోగుల కార్యదర్శి శ్రీ పి. రామమూర్తి మాట్లాడుతూ, గుంటూరులోని తపాలా ఉద్యోగుల ఆస్పత్రిలో కనీస సౌకర్యాలు లేవని అన్నారు.

యూనియన్ ప్రెసిడెంట్ శ్రీ కె. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ ఎం. కోటేశ్వరరావు వినతిపత్రం సమర్పించారు.

శ్రీయుతులు డి. అచ్యుతరావు, బి. సుబ్బారావు, బి. రామారావు, ఎం. సుబ్బారావు, డి. సుబ్బారావు పాల్గొన్నారు.

శ్రీ వై. సుబ్బారావు వందనసమర్పణ చేశారు.

28న గుంటూరులో ప్రదేశ్ ప్రత్తిసంఘం మహాసభలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, సెప్టెంబరు22—ప్రస్తుతం మార్కెట్‌లోవున్న సంక్షోభం గురించి చర్చించడానికి ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల28వ తేదీన గుంటూరు పేరేచర్లలో మహాసభ ఏర్పాటుకు విస్తృత సన్నాహాలు జరుగుతున్నాయి. రాష్ట్ర నలుమూలల నుంచి ప్రత్తి పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఈ సమావేశానికి హాజరవుతారు. శ్రీ అల్లూరివెంకటేశ్వరరావు అధ్యక్షులుగా గత సంవత్సరంనుంచి ఈ అసోసియేషన్ పనిచేస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ కాటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లపరపు ఇన్నయ్య ఈ సమావేశంలో కొత్త కార్యవర్గం ఎన్నిక జరుగుతుందని, కామ్ ప్రధాని వరదదాధితుల నిధికి నూటపద హారు విరాళంగా సమర్పిస్తున్నామని తోటి సభ్యులుకూడా సోదర బీహారు ప్రజలకు సహాయార్థం విరాళాలు అందజేయాలని విజ్ఞప్తిచేశారు.

తాడేపల్లిగూడెం భూమితనఖాబ్యాంకి కొత్తపాలక వర్గం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 22— స్థానిక కోపరేటివ్ భూమితనఖాబ్యాంకి కి ప్రభుత్వం ఈ క్రింది వారితో పాలక వర్గాన్ని ఏర్పాటు చేసింది.

అధ్యక్షుడు: శ్రీ ఈలి .అంజనేయులు (ఎం.ఎల్.ఎ) ఉపాధ్యక్షుడు: శ్రీ చలంబల్లి సస్నేశ్వరరావు, కోశాధికారి: శ్రీ గోరిట్ల శివరామరాజు డైరెక్టరు: శ్రీ యు తులి పేవులపల్లి రామారావు, కాకర్లమూడి యతిరామానుజదాసు, ధనుంజయ, పి.రాజు,

శ్రీ గోపీచంద్ నాడి చాటి చూపే ఒక స్త్రీ జీవితగాథే 'పూజ'

పద్మినీ ప్రొడక్షన్స్

పూజ

AVM PRODUCTIONS

గోల్డెన్ జుబిలీ డైరెక్టర్ రామన్న జీవిత చిత్రం!

కళ్లుచెదిరిపోయే స్టంట్స్..మాయలు మంత్రాలుగల జానపద చిత్రం!

సెప్టెంబర్ 25 విడుదల! ఉదయం ఆటతో

రాజేష్ ఫిలిమ్స్ సమర్పించు

బొగ్గాటి వీరుడు

రుచిర రాజశ్రీ ప్రొడక్షన్స్

ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం!

ఎందుకీ వేషం! ఈ మారువేషం వెనుక రహస్యం ఏమిటో తెలుసుకోవాలనివుందా? చిత్రం చూచి తెలుసుకోండి!

సమతా ఆర్ట్స్

జేబుదొంగ

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: మధుసూదనరావు

నిర్మాతలు: V.R.యాచేంద్ర-K.బాబ్జి

సంగీతం: లక్ష్మీకాంత్-కల్యాణ్‌జీ

లక్ష్మీ పిక్చర్స్

పొలాలపై ప్రయోగాలు రుజువు చేసాయి... ప్రగతి పథంలోని రైతులు ఒప్పుకున్నారు...

మహీకో

హైబ్రిడ్ జొన్న మరియు హెచ్చు దిగుబడి నిచ్చు వంగడముల ఉత్పత్తిదారులు





మహీకో జానుక—మహీకో పరిశోధన నుంచి ఎమ్.ఎస్.హెచ్.-11, ఎమ్.ఎస్.హెచ్.-21, ఎమ్.ఎస్.హెచ్.-8 అను మూడు హైబ్రిడ్ జొన్న రకములు, మరియు సి.ఎస్.హెచ్.-1, సి.ఎస్.హెచ్.-5. బారీగా పొలాలలో ప్రయోగాలు జరిపిన పిమ్మటనే మహీకో పరిశోధిత హైబ్రిడ్ వంగడములు రైతులకు విక్రయించబడుచున్నవి. ప్రతిదశలోను 'మహీకో' విత్తనముల నాణ్యతను పరిశీలిస్తుంది.

ఫలితం: మీరు మహీకో విత్తనాలు కొంటున్నారంటే మార్కెటులో లభ్యమయ్యే విత్తనాలలో మిక్కిలి శ్రేష్ఠమైనవి కొంటున్నారన్నమాట. ఈ విత్తనములకు మహీకోవారి నాణ్యత రక్షణ మరియు పరిశోధన ఆధారములు. మహీకో విత్తనములు భౌతికముగాను వంశాంతరముగాను స్వచ్ఛమై ఎక్కువ మొలకెత్తు గుణము కలిగియున్నవి.

త్వరపడండి. మీ పొలములో మహీకో విత్తనములు నాటండి.

గుర్తుంచుకోండి: నాణ్యమైన విత్తనమె మహీకో

మహారాష్ట్ర హైబ్రిడ్ సీడ్స్ (కం.లి.), పోస్టు బాక్సు నెం.27, జాల్నా (మహారాష్ట్ర)

వీరిని సంప్రదించండి. 1-1-781/ఇ, గాంధీ నగర్, (క్రొత్త బజార్) హైదరాబాదు-48. ఫోను: 63774. □ వసంతనగర్ పోస్టు విజయవాడ. ఫోను: 8349.

హైబ్రిడ్, మొక్కజొన్న, సజ్జ, ప్రత్తి మరియు అధిక దిగుబడి నిచ్చు గోధుమ మరియు అలుగడ్డ విత్తనముల ఉత్పత్తిదారులు.

ARMS-MHS/J-2-80-TL

డిస్ట్రిబ్యూటర్స్:

మెస్సర్స్ రామా హైబ్రిడ్ సీడ్స్ కార్పొరేషన్ — ఖమ్మం
మెస్సర్స్ ఎర్రానిలోతం రెడ్డి & సన్సు — వరంగల్లు.
మెస్సర్స్ నిమ్మల ప్రభాకరరెడ్డి & కంపెనీ — అదిలాబాద్.

కృష్ణాజిల్లా పంపిణీదారులు:
మెస్సర్స్ పద్దినేని హనుమంతరావు & కంపెనీ.
కెనాల్ రోడ్, విజయవాడ.

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబరు 24

విజయవాడ

ఉ॥ 7-30 వార్తావ్యాఖ్య: వై. రామచంద్రరావు. మ॥ 12-05 ముద్దుపల్లి లక్ష్మీ నరసింహశాస్త్రి: గాత్రం. 1-20 చిత్రతరంగిణి. 2-10 కల్పలత. సా॥ 6-30 "సర్దార్ వల్లభాయ్ పటేల్" : జి.వెంకట సుబ్బయ్య ప్రసంగం. 8-05సీతాపతిగారి సంసారం: సీరియల్ రూపకం రచన: పురాణం సుబ్రహ్మణ్యశర్మ. 8-15 వరూధిని ప్రవరకమ్. 9-15 "నిర్మాణాత్మకమైన కార్యక్రమాల వైపుకు ఆకర్షింపబడగలిగితే యువతలో వున్న విద్రోహభావాన్ని నిర్మూలించగలమా" చర్చ: పాల్గొనువారు: జి. రామసుబ్బారెడ్డి, ఎం. జగన్నాథరావు. సుంకర మురళీధరరావు.

హైదరాబాద్ ఎ

ఉ॥ 7-45 లలితసంగీతం: ఎన్. సి. రంగాచార్యులు. 8-20 ఎస్. వి.గోవిందాచార్యులు: గాత్రం. మ॥ 11-45 నూట్మెగ గజేపులు రచన: డాక్టరు కె. రాజలక్ష్మి. 12-05 టి. ఎన్. కృష్ణన్: వయొలిన్. 1-10 చిత్రసీమ. సా॥ 6-30 వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి రైతులకు సౌకర్యాలు: ఎ. వి. బి. హెచ్. అప్పారావు ప్రసంగం. ఆర్. కామేశ్వరరావుచే పద్య పఠనం. 7-15 "కోళ్ళమేత" పాఠం 4 నిర్వహణ: డాక్టరు సి. వి. రెడ్డి. 8-30 మీరుకోరినపాటలు.

హైదరాబాద్ బి

సా॥ 8-35 ప్రాదేశిక సంగీత్: సుధా మెల్లోన్‌కర్, కె. జోషి బృందం బృంద గానం. 9-00 శివకుమార్‌శర్మ:సంతూర్, బ్రిజ్‌భూషణ్ కబ్రా: గిటారు.

యువవాణి: ఉ॥ 7-05 పి. కేదారనాథ్: గాత్రం. 7-20 విశ్వవిద్యాలయం విద్యార్థులకు. 7-50 కవితలు: ఆకారాజు. 'తప్పెవరిది' కథానిక రచన: పి. కృష్ణా ఆదిశేషు సా॥ 6-10 జి. ప్రేమలత, జి. చంద్రిక: గాత్రయుగళం. 7-05 స్నేహమాల సభ్యులు సమర్పించు కదంబకార్యక్రమం.

విశాఖపట్నం

ఉ॥ 7-15 చిత్తూరు సుబ్రహ్మణ్యవిశ్వ: గాత్రం. మ॥ 12-05 మధుమంజరి. సా॥ 8-00 డాక్టరు ఎం. బాలమురళీకృష్ణ: గాత్రం. 8-30 రాగలహరి. 9-30అకెళ్ళ ప్రభాకరమూర్తి: గాత్రం, బి. విజయేశ్వరరావు: వయొలిన్, ఎం. శ్రీరామమూర్తి: మృదంగం.

కడప

ఉ॥ 7-30 చిత్రాంజలి. 7-45 రాధ. జయలక్ష్మి: గాత్రం. మ॥ 12-05 భాస్కరభట్ల కృష్ణమూర్తి: మృదంగం. 1-10 చిత్రజగత్తు. సా॥ 5-30 వి. ఎల్. జానకిరామ్: వీణ. 8-30 శ్రోతలు కోరిన పాటలు. 9-30 నేదునూరి కృష్ణమూర్తి: గాత్రం, కొక్కొండ సుబ్రహ్మణ్యశర్మ: వయొలిన్, జి. షణ్ముఖానందం: మృదంగం.

మద్రాస్ ఎ

మ॥ 2-30 రాజేశ్వరీ గోపాల్:గాత్రం 3-45 ఆంగ్ల ప్రసంగం.

మద్రాస్ బి

సా॥ 8-15 ఉస్తాద్ ఫయజ్‌ఖాన్: గాత్రం. 9-30 "ఆశాజ్యోతి" : నాటిక రచన: ఎం. సి వి. శశిధర్. 10-00 పాశ్చాత్య సంగీతం.

అఖండ విజయం

సాధించిన అపూర్వ నవలా చిత్రం!

రాధికా స్టూడియోస్ వారి

మావూరి గంగ

దర్శకత్వం: అడిదాల నారాయణరావు, కథ: శ్రీరామచంద్రపురం రాధాకృష్ణ, మాటలు: పూడూరి వెంకటరత్నం, పాటలు: శ్రీశ్రీ, సంగీతం: బాలమురళీకృష్ణ, ఫోటోగ్రఫీ: బాలరామ్, ఎడిటింగ్: పి.సంజీవి, నృత్యం: శివశంకర్, పి.కె.మూర్తి, నిర్మాత: పి.సత్యనారాయణ, దర్శకత్వం: పి.చంద్రశేఖర్ రెడ్డి

నిజం చెప్పేగాని వెళ్ళనివ్వను. నిజం చెప్పే ఒక్కొక్కప్పుడు ప్రాణాలకే మోసం. అబద్ధం ఆడితే అంతకన్నా మోసం

శ్రీరామకృష్ణార్పణ

వైకుంఠపాళి

నిర్మాత: ఎమ్.రామకృష్ణారెడ్డి, దర్శకత్వం: కె.బాబయ్య

లక్ష్మీ పిక్చర్స్

LAKSHMI

పిల్లల జీవితాలు బాగుండాలి

మన దేశంలో సంక్షేమాన్ని పెంపొందించడంలో కుటుంబ నియంత్రణ ముఖ్యాంశం. గట్టి సంక్షేమంకోసమే కుటుంబ నియంత్రణ పాటిస్తాం. ఎక్కువమంది పిల్లలంటే మనకు ఇష్టం లేక కాదు: ప్రతి బిడ్డకు జీవితంలో మంచి అవకాశాలు కల్పించేందుకు కుటుంబ నియంత్రణ కావాలి. మన జీవితాలకంటే వారివి బాగుండాలని మన అభిలాష. ప్రతి తల్లికీ, తండ్రికీ ఇదే ఉద్దేశ్యం. ప్రణాళికాబద్ధమయిన అభివృద్ధి లక్ష్యం ఇదే.

ఇందిరా గాంధి.

కుటుంబ సంక్షేమ పక్షం, సెప్టెంబర్ 15-30, 1975.

davp 75/471

Printed and Published by K.L.N Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor : Narla Venkateswara Rao. Resident Editor : Nandury Ramamohana Rao